ప్రచురణార్థమైన

భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
సివిల్ అప్పీలు నెంబర్లు–159-170/2010

శ్రీ కె.మరప్పన్ (లేట్) తరపున ఏకైక వారసుడు
బాలసుబ్రమణియన్ ........... అప్పీలుదారు (లు)

మరియు

సూపరింటెండింగ్ ఇంజనీరు టి.బి.పి.హెచ్.ఎల్.సి.
అనంతపూర్ సర్కిల్ ........... ప్రతివాదు (లు)

తీర్పు

కె.ఎం.జోసెఫ్, న్యాయమూర్తి.

**1.** ఉన్నత న్యాయస్థానములో దాఖలైన సివిల్ మిసిలేనియస్ అప్పీలు నెంబర్లు. 479,93,94,480,481మరియు 95/1990 మరియు సివిల్ రివిజన్ పిటిషన్ల సంఖ్యలు.303, 304, 305, 1039, 1040 మరియు 1041-1990లో జారీ చేయబడిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈ అప్పీళ్ళు దాఖలు చేయబడినవి . ఆర్బిట్రేషన్ చట్టము , 1940 వాడుకలో 'చట్టము' ప్రకారము నిర్వహించిన ఆర్బిట్రేషన్ వ్యవహార విచారణ ఫలితముగా ఈ అప్పీళ్ళు దాఖలు చేయబడినవి . ఆర్బిట్రేషను అవార్డు దృష్ట్యా , వాది కోరిన కొన్ని రూఢియైన హక్కులను సవరణ చేసిన తదుపరి ఉప న్యాయస్థానము (సబ్ కోర్టు ) డిక్రీ జారీ చేసినను , ఈ వివాదాస్పద తీర్పుతో ఉన్నత న్యాయస్థానము వారు అట్టి డిక్రీని కొట్టివేసిరి . వాది కోరిన కొన్ని హక్కులను నిరాకరిస్తూ , అట్టి హక్కుల రీత్యా, అవార్డు డిక్రీని ఉప న్యాయస్థానము (సబ్ కోర్టు ) జారీ చేయకపోవుటను , సవాలు చేస్తూ వాది దాఖలు చేసిన దరఖాస్తును న్యాయస్థానము కొట్టివేసినది . సూక్ష్మముగా చెప్పవలసి వస్తే , వివాదాస్పద తీర్పు ద్వారా , పైన పేర్కొన్న ఆర్బిట్రేషను అవార్డులు ఒడంబడిక (అగ్రిమెంటు)లోని క్లాజు 59 ప్రకారము నిరాధారమైనవని ఉన్నత న్యాయస్థానము గమనించినది.

**2.** తేది. 18-09-1978నాడు, నీటిపారుదల పనుల కొరకు టెండరును వేయుటకు ప్రతివాది – స్టేట్ ఆహ్వానము పలికెను . వాది తక్కువ ధరకు అనగా 10-12% అనగా, నిర్ణీత ప్రమాణము, నిర్దిష్ట వెల కన్నా తక్కువ వెలను ఊటకించుతూ , 10-03-1979వ రోజు ఒడంబడిక నెం . 10/78-79 ద్వారా ఒడంబడిక చేసెను, అదే విధముగా వాది 10-03-1979 తారీఖున ఒడంబడిక 11/78-79 ద్వారా సమ్మతించెను . మరియు వాది 28-06-1979వ తారీఖున ఒడంబడిక నెం .14/79-80 ద్వారా ఒప్పందము చేసెను . అప్పగించిన పని వాదికి స్వాధీనము చేసిన 18 నెలల లోపు పూర్తి చేయవలెను. తేది. 16-11-1979న, ఒడంబడిక నెం . 10/78-79 ప్రకారము స్థలము వాదికి స్వాధీన పరిచినట్లుగా అనిపించును . ఒడంబడిక నెం . 11/78-79 రీత్యా, అట్టి స్థలము తేది . 21-04-1979 నాడే వాదికి స్వాధీనము చేసిరి , ఒడంబడిక నెం .14/78-79 ప్రకారము అట్టి స్థలము తేది.28-06-1979 నాడే వాదికి స్వాధీనము చేసిరి . అట్టి ఒడంబడికల ద్వారా వివిధ హక్కులను లేవనెత్తుతూ, ప్రారంభములో అనగా 28-11-1983 రోజు ముగ్గురు ఆర్బిట్రేటర్ల కూటమి సభలో , వాది తన హక్కు దరఖాస్తును దాఖలు చేసెను , కూటమి వారు అవార్డులను జారీ చేసిరి . అట్టి అవార్డులను వాది సవాలు చేయగా అవి కొట్టివేయబడినవి . వాది దాఖలు చేసే దరఖాస్తు వలననే ఒక ఆర్బిట్రేటరు, నియమించబడును. ఆర్బిట్రేటరు తేది .26-04-1988 సంబంధించి, మూడు అవార్డులు 19.08.1988న జారీ చేసెను . వాస్తవానికి , వాది 9 హక్కులను లేవనెత్తెను . ఆర్బిట్రేటరు హక్కుల నెం.6 మరియు 8ని నిరాకరించుచూ, తక్కిన హక్కులలో వివిధమైన సొమ్మును ఇవ్వవలెనని అవార్డు జారీ చేసెను . నిస్సందేహముగా హక్కు నెం .9 వడ్డీకి సంబంధించినది , చట్టములోని 30 మరియు 33ననుసరించి, జారీ చేయబడిన అవార్డును కొట్టివేయవలెనని ప్రతివాది– స్టేట్ దరఖాస్తులు దాఖలు చేసిరి , చట్టము ప్రకారము అవార్డు డిక్రీని ఇవ్వాలని వాది దావా వేసేను . ఏది ఏమైనా , వాది యొక్క నిర్ణీత హక్కుల గూర్చి ఆర్బిట్రేటరు జారీ చేసిన అవార్డుతో ఉప న్యాయాధికారి విభేధించిన కారణమున ప్రతివాది– స్టేట్ కు అనుకూలముగా తీర్పు నొసగెను. ఇట్టి తీర్పు మూలము గానే అప్పీళ్ళు, రివిజన్ పిటిషన్లు ఉన్నత న్యాయస్థానములో దాఖలు చేసిరి . ఉన్నత న్యాయస్థానము వారు ప్రతివాది – స్టేట్ యొక్క వాదనలతో పూర్తిగా ఏకీభవిస్తూ , ఇవ్వబడిన అవార్డులు ముఖ్యముగా ఒడంబడికలోని 59వ క్లాజు పైనే ఆధారపడినవని అభిప్రాయపడెను.

**3.** వాది తరపున సీనియర్ లాయర్ శ్రీ రామమూర్తి మరియు ప్రతివాది తరపున కుమారి ప్రేరణ సింగ్ యొక్క వాద, ప్రతివాదనలు మేము విన్నాము.

**4.** వాది వివిధ హక్కుల గూర్చి ప్రస్తావించిననూ , తుదకు 1,3,4,7 మరియు 9 సంఖ్యాపర ంగా గల హక్కులను ఎంచుకొని వాటి గూర్చి మాత్రమే మా ముందు వాదనలు జరిపి ంచాలని తలచెను . జారీ చేయబడిన అవార్డులు వాది ప్రతివాదులతో చేసిన 3 వివిధ ఒడంబడికలకు సంబంధించినవి . కానీ, అట్టి మూడు ఒడంబడికలలో చూపిన హక్కుల సంగతి మాత్రము ఒకేలా ఉంది . అట్టి

అవార్డులలో మంజూరు కాబడిన పైకము మాత్రము వేరు వేరుగా ఉన్నది . కావున ఏ ఏ హక్కుల గూర్చిమేము పరిశీలించవలెనో వాటిని ఒక క్రమములో చూచెదము.

**హక్కు నెంబర్.1–** 4 కిమీ./6కిమీ. కొరకు, ఎక్కువ సీసము రాయి మరియు లోహము గూర్చి.

**హక్కు నెంబర్.3–** ఒడంబడికలోని షరతుల ప్రకారము ఆహార ధాన్యములు సరఫరా చేయక పోవుట గూర్చి.

**హక్కు నెంబర్.4 –**తక్కువగా సరఫరా చేయబడిన సిమెంటును తిరిగి భర్తీ చేయుట గూర్చి.

**హక్కు నెంబర్.7–** ప్రాజెక్టు పనుల కొరకు కాంట్రాక్టరు పేర్చి పెట్టిన సాధన వస్తువుల నిల్వపై గల హక్కు గూర్చి.

**హక్కు నెంబర్.9–** వడ్డీ చట్టము ప్రకారము సంవత్సరమునకు 18% శాతము వడ్డీని పొందుట గూర్చి.

**5.** వాది తరపున గల సీనియర్ లాయరు గారు ఈ హక్కుల పర ంగా, ఆర్బిట్రేటరు వారి అవార్డులో మంజూరు చేసిన మొత్తము సొమ్ము పొందుటకు నిజముగా అర్హుడని వాదించునుమరియు ఆర్బిట్రేటరు అక్రమ ప్రవర్తన వలనైననూ లేక రికార్డులో తప్పు దొర్లినదని స్పష్టముగా కనబడినపుడు అట్టి తప్పు అవార్డు ద్వారా బట్ట బయలు అయినప్పుడు మాత్రమే ఆర్బిట్రేటరు జారీ చేసిన అవార్డు న్యాయసభ యొక్క జోక్యమునకు తావిచ్చును . లేని పక్షమున ఆర్బిట్రేటరు జారీ చేసిన అవార్డు న్యాయసభ యొక్క జోక్యమునకు అతీతమైనదని వాది తారపున లాయరు గారు వాదించును . తన ముందు దాఖలు చేసిన సంబంధింత వ్రాత కాగితములను నిశితముగా పరిశోధించి , ఒప్పందము (కాంట్రాక్టు) గూర్చి వివరముగా తెలియజేయుట ఆర్బిట్రేటరు యొక్క కర్తవ్యము , ఆర్బిట్రేటరు తన పరిశీలనలో తేల్చిన వాస్తవములు చట్టములోని 30 మరియు 33 విభాగముల ప్రకారము జరిగే విచారణకు ఎటువంటి నష్టము కలిగించవు . క్లాజు 59 విషయానికి వస్తే , అట్టి క్లాజు ఆర్బిట్రేటరు హక్కుల గూర్చి జారీ చేసిన అవార్డును ఏవిధంగాను ఆటంకపరచవని, అట్టి హక్కుల గూర్చి చట్టరీత్యా బలముగా ఎదుర్కొనుటకు మా ముందు కూడా కేసు దాఖలు చేసిరి.

**6.** పై వాదనకు భిన్నముగా , ప్రతివాది తరుపు సీనియర్ లాయరుగారు , ఉన్నత న్యాయస్థానము వారు జారీ చేసిన తీర్పును సమర్ధించుచూ , ఒడంబడికలోని క్లాజు 59 వాది పేర్కొన్న హక్కులను

తప్పక అడ్డగించునని వాదించును. మేము క్లాజు 59 విషయానికి రాక ముందు ఆర్బిట్రేటరు వద్ద, ఉప న్యాయస్థానము (సబ్ కోర్టు) లోనూ చివరగా ఉన్నత న్యాయస్థానములోనూ జరిగిన విషయములను గ్రహించుట సమంజసము.

**ఆర్బిట్రేటరు వద్ద జరిగిన విచారణ–**

**హక్కు సంఖ్య. I – అధిక సీసము**

**7.** వాది యొక్క వాదన ఈ విధముగా ఉన్నది. వాది సహజముగా రాళ్ళు మరియు లోహములు తేవలసిన క్వారీ కంటే వాది రాళ్ళు, లోహము తెచ్చిన క్వారీ దగ్గరగా ఉన్నది. తదుపరి సరుకును పని జరుగు స్థలమునకు రవాణా చేయాలి. ఈ విధముగా చేయుట వలన అధిక ధరను చెల్లించెను. అధిక వ్యయమును భరించెను. క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15 రూపాయల ధర చెల్లించవలెనని వాది వాదన, వాది తనంత తానే దూరముగా నున్న క్వారీ నుండి సరుకు తెచ్చేనని ప్రతివాది వాదించెను. అట్టి వాదనను ఆర్బిట్రేటరు త్రోసిపుచ్చెను. మరియు కాంట్రాక్టు ఏక్టులోని విభాగము 70 ప్రకారము అట్టి హక్కు న్యాయమైనదని కనుగొని, ఆర్బిట్రేటరు వాది కోరిన విధముగానే క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15రూపాయల చొపున నష్టపరిహారము చెల్లించవలెనని అవార్డును జారీ చేసెను.

**హక్కు సంఖ్య.III**

**8.** పనివారికి ఆహార ధాన్యములు సరఫరా చేయకపోవుట డిపార్ట్ మెంట్ వారు చేసిన తప్పిదము, హక్కు నెం.3, అట్టి తప్పిదమునకు సంబంధించినది. కేంద్ర ప్రభుత్వ పనికి ఆహార పథకము క్రింద ప్రతివాది ఆహార ధాన్యములు అందుబాటులో ఉంచాలి. మరియు పనికి జీతములోని భాగముగా వాది పనివారికి ఆహార ధాన్యములు సరఫరా చేయాలన్నది ఒడంబడిక నిబంధనలో ఒక భాగము. ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నను వాటిని సరఫరా చేయలేదని వాది ఆక్షేపించెను, అందువలన వాది, ఆహార ధాన్యములు అధిక ధరను బహిరంగ బజారులో కొనుగోలు చేసి పనివారికి సరఫరా చేయవలసి వచ్చెను. స్టేట్ తరపున వాదనలో సంబంధిత క్లాజులో ఆహార పదార్ధములు అందుబాటులో ఉంటేనే సరఫరా సూచన గలదని తెలిపెను. ఆర్బిట్రేటరు దీనికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములు పరిశీలించి, ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నప్పటికి, వాటిని వాదికి సరఫరా చేయలేదని చివరకు నిర్ణయించినది. బహిరంగ బజారులో ఎక్కువ ధరకు ఆహార ధాన్యములు కొని, తన పని వారికి సరఫరా చేయవలసిన అవసరము వాదికి కలిగినదని ఆర్బిట్రేటరు గమనించెను.

## హక్కు నెం. IV

**9.** సరిపడినంత సిమెంట్ సరఫరా చేయకపోవుట హక్కు నెం .4కుసంబంధించినది. అనగా తక్కువ పరిమాణము గల సిమెంట్ సరఫరా జరిగినది . ఒడంబడిక ప్రకారము డిపార్ట్ మెంట్ వారు కాంట్రాక్టరుకు సిమెంట్ సరఫరా చేయవలెనని అర్బిట్రేటరు గుర్తించెను . ఒక టన్ను సిమెంట్ ధర 416/– రూపాయలుగా నిర్ణయించిరి . ఒడంబడికలో గల నిబంధనను భంగపరచి , డిపార్ట్ మెంట్ వారు చాలినంత సిమెంటును సరఫరా చేయలేదని వాది కా ంట్రాక్టరు వాపోయెను . పనిని వేగముగా చేయుటకు వాది బయటి నుండి సిమె ంటును సరఫరా చేయకపోయిననూ , సరఫరా చేసినట్లుగానే చూపించి, డిపార్ట్ మెంట్ వారు సిమెంట్ ఖర్చులను రాబట్టుకొనిరీ . ఒడంబడిక ప్రకారము సిమెంట్ సరఫరా చేయబడినదనియు , కాంట్రాక్టరు బయటి నుండి సిమెంటును తెప్పించుకొనుటకు అతనికి అధికారము లేదని డిపార్ట్ మెంట్ వాది వాదన , మరియు సిమెంట్ కొన్నందుకు రుజువుగా లిఖిత రశీదులు దాఖలు చేయలేదని డిపార్ట్ మెంట్ వారు పేర్కొనిరి . సిమెంట్ సరఫరా చేయకపోయినట్లేతే క్లాజు 10 ప్రకారము నష్టపరిహారము పొందే హక్కు ఉండదు . ఏది ఏమైననూ , ఆర్బిట్రేటరు డిపార్ట్ మెంట్ వారి వాదన లన్నింటిని త్రోసిపుచ్చి కాంట్రాక్టు చట్టములోని 70వ విభాగమును మాత్రమే పరిగణలోనికి తీసుకోనెను . డిపార్ట్ మెంట్ వారు సిమెంట్ సరఫరా చేయకపోవుట , రశీదు పై డిపార్ట్ మెంట్ ముద్ర లేకపోవుట అను కారణములచే ఆర్బిట్రేటరుకు డిపార్ట్ మెంటు పై వ్యతిరేక అభిప్రాయము బలపడినది. అందువలన ఆర్బిట్రేటరు మూడు ఒడంబడికలకు సంబంధించి వేరు వేరు పైకముల మొత్తమును మంజూరు చేస్తూ అవార్డు ఇచ్చుటకు పూనుకోనెను.

## హక్కు నెం. VII

**10.** ఆర్బిట్రేటరు ప్రత్యేకించి , ప్రాజెక్టు పని గూర్చి వాది సమకూర్చిన సరంజామా గూర్చి ఇచ్చిన అవార్డుకు సంబంధించిన విషయము మా ముందుకు హక్కు నెం . 7గా తీసుకురాబడినది . పనిని కొనసాగించుటకు వాది వివిధ వస్తు సామగ్రిని పని స్థలము నందు సమకూర్చెను . కానీ డిపార్ట్ మెంట్ వారు పని చేయకుండా వాదిని అడ్డగించిరి . అట్టి వస్తు సామగ్రిని వాది తన స్వంత ఖర్చుతో సమకూర్చెను. కాబట్టి అట్టి సరంజామాకు చెల్లించిన మొత్తము ధరను పొందుటకు వాది అర్హుడు ఆర్బిట్రేటరు ఇసుకను మినహాయించి మిగిలిన వాటికి నిర్ధిష్టమైన సొమ్మును 3 అవార్డులలో మంజూరు చేసెను.

## హక్కు నెం.IX

**11.** చివరిగా వడ్డీ చట్టము ప్రకారము 18% శాతము వడ్డీని కోరుట గూర్చి హక్కు నెం .9 సంబంధించినది. హక్కు పిటిషను దాఖలు చేసిన తేది అనగా 23-11-1983 నుండి, కోరిన అన్ని హక్కుల మీద, సంవత్సరానికి 12% శాతము వడ్డీని మంజూరు చేస్తూ అవార్డు ఇచ్చిరి.

**చట్టము యొక్క 30/33 మరియు 17 విభాగముల ప్రకారము జరిగే కోర్టు వ్యవహారములు**

**12. ఉపన్యాయసభ (సబ్ కోర్టు) అంతర్గతముగా (ఇంటర్ ఆలియా ) ఈ విధముగా నిర్ణయించెను.**

హక్కు నెం -1ని పరిశీలిస్తే, అది అధిక సీసమునకు సంబంధించినది , ఉపన్యాయసభ ( సబ్ కోర్టు) ఆర్బిట్రేటరుతో ఏకీభవిస్తూ, వాది అధిక సీసము పొందుటకు అర్హుడని చెప్పెను . అధిక సీసము యొక్క మొత్తమును చూచినపుడు కోర్టువారు అధిక సీసము యొక్క ధర క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15 రూపాయలుగా ఆర్బిట్రేటరు నిర్ణయించుట సరికాదని అభిప్రాయపడెను . ఎందుకంటే , దానిని రుజువు చేయగల ఎటువంటి వస్తుసామగ్రి లేదు . మరియు అటువంటి వస్తువులను ఎక్కువగా కావాలను కొంటే , దాని నిర్దిష్ట వెలను ఒక పద్ధతి ప్రకారము నిర్ణయించవలెనని కోర్టువారు అభిప్రాయపడిరి. దాని సంబంధమైన ఉత్తర ప్రత్యుత్తరములు గమనించిన కోర్టువారు ధరలో వచ్చిన తేడా 3.23 రూపాయలు మాత్రమే అనియు , ఆర్బిట్రేటరు మాత్రము దాని ధర క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15 రూపాయలుగా నిర్ణయించి అవార్డు నిచ్చిరని తెలిపెను . అనగా 6 కిలో మీటర్లకు గల అధిక సీసమునకు 24 రూపాయల ధరను మంజూరు చేసెను. ఇది సూటిగా కన్పించుచున్న తప్పు. ఈ కేసు చాలా కాలము సాగుచున్నది. ఇది రెండవసారి దావా పడగా, మంజూరు చేయవలసిన పైకమును కోర్టువారు సవరించి, ఎక్కువగా కావలసిన సీసము ధరను సరియైన పద్ధతి ప్రకారము లెక్కగట్టవలెనని సూచించిరి.

**13.** హక్కు నెం - III కు సంబంధించి ఈ విధముగా పరిశీలన చేసిరి . ఆహార ధాన్యముల సరఫరా విషయములో ఒప్పందము మీరినట్లుగా ఆర్బిట్రేటరు గమనించెను . కానీ, కోర్టువారు ఆర్బిట్రేటరు జారీ చేసిన అవార్డును రద్దు చేసిరి . ఒప్పందమును తప్పుగా అన్వయి ంచి, ఆర్బిట్రేటరు మొత్తము మూడు ఒప్పందముల దిశగా 93 లక్షల సొమ్మును మంజూరు చేస్తూ , అవార్డు నిచ్చెను . కానీ, ఆర్బిట్రేటరు తన అధికార పరిధిని దాటి , అట్టి అవార్డులు ఇచ్చినందున అట్టివి న్యాయసమ్మతము కాదు. ఆర్బిట్రేటరు పరిశీలించి రికార్డు చేసిన విషయములకు భిన్నముగా కోర్టువారు వారి పరిశీలనలో, ఆహార ధాన్యములు అందుబాటులో గలవనుటకు సాక్ష్యాధారములు లేవని తేల్చిచెప్పిరి . కోర్టువారు ఎ -22 మరియు ఎ -25ను పున : పరిశీలన చేసి , ఆర్బిట్రేటరు పరిశీలనలో ఆహార

ధాన్యములు అందుబాటులో గలవని చెప్పిన సంగతి ఆధార రహితమని గమనించెను , మరియు డెపార్ట్ మెంటువారు ఆహార ధాన్యములు సరఫరా చేయనందున వాది ఎక్కువ జీతము చెల్లించెననుటకు రుజువు లేదని తెలిపిరి, మరియు ఫిర్యాది బహిరంగ బజారు ధరల ప్రకారము ఆహార ధాన్యములు కొనుగోలు చేసినట్లు ఏవిధమైన రుజువు లేదనియు , తాను బయటి నుండి ఆహార ధాన్యములు కొని సరఫరా చేసినట్లు తెలియజేయుటకు ఒక రిజిష్టరును చూపనందున అది కూడా ఆధార రహితమని, వాది సరియైన జీతమును చెల్లించాలని కోర్టు శాసించినది.

**14.** డిపార్టుమెంటువారు వాది కొంచెము సిమెంట్ మాత్రమే సరఫరా చేసెనని హక్కు నెం – IV తెలియచేస్తుంది. కోర్టువారు అట్టి అవార్డును రద్దు చేసిరి.

**15.** వాది ఎక్కడ నుండి సిమెంటు తీసుకొని వచ్చేనో తెలుపలేదని కోర్టువారు అంతర్గముగా కనుగొన్నారు. స్వంతముగా సిమెంటును తెచ్చుకొనుటకు దానిని తన పనిలో ఉపయోగించుటకు అనుమతిగలదని వాది ఆర్బిట్రేటరు ఎదుట రుజువు చేయలేకపోయెను . ఒప్పందము యొక్క షరతు ప్రకారము వాది ప్రభుత్వము వారిచే సరఫరా చేయబడబోవు సిమెంటు తప్ప వేరే సిమెంటును వాడకూడదు. వేరేచోట నుండి సిమెంటు సరఫరా జరిగినదనే ఆరోపణను ఎదుర్కొనే జాగ్రత్త చర్యలు వాది ఆర్బిట్రేటరుకు చూపలేకపోయెను వాది ఆర్బిట్రేటరు ముందు పెట్టిన పట్టి వివరణలో అట్టి పనికి సిద్ధాంత పరముగా కావలసిన మొత్తము సిమెంటు పరిమాణము గూర్చి మాత్రమే ఉన్నది.

**16.** ఆర్బిట్రేటరు ఒడంబడికలోని నిబంధనలను లెక్కచేయలేదు. ఆర్బిట్రేటరు, అధికారులు వ్రాసిన లేఖలను అన్వయి oచి, ఇచ్చిన అవార్డులలో ఇంజనీర్లు వాది బయటి నుంచి అనధికారముగా తెచ్చిన సిమెంటు గూర్చి ఒప్పుకొనిన విషయము తెలుపలేదు.

**17.** కాంట్రాక్టరు తనంతట తాను సిమెంటు సరఫరా చేసి , దాని ధరను తిరిగి రాబట్టు కొనవచ్చుననెడి నిబంధన కాంట్రాక్టులో లేదు . కానీ, ఆర్బిట్రేటరు తన అధికార పరిధిని అధిగమించెను.

**18.** వాది పని స్థలములో సమకూర్చి పెట్టిన వస్తుసామగ్రి యొక్క ధరను గూర్చి హక్కు నెం– VII వివరించును. కానీ, కోర్టువారు అట్టి అవార్డును కొట్టివేసిరి . తదుపరి జరుగు నిర్మాణ పనిని కూడా డిపార్ట్ మెంటువారు తనకే అప్పగించెదరనెడి నమ్మకముతో వాది వస్తుసామగ్రిని సమకూర్చుకొనెననియు, కానీ ఆ విషయాన్ని ధృవీకరించే లేఖ తనకు డిపార్ట్ మెంటు నుండి అందలేదని వాది వాదనఒడంబడికలోని నిబంధనలు , పూర్తి చేసిన పనికి మాత్రమే వర్తించుననియు ,

కాంట్రాక్టరు ప్రభుత్వమునకు కట్టవలసిన రాయల్టీ ఛార్జీలు మొదలగునవి కట్టిన తరువాత తన వస్తుసామగ్రిని అమ్ముకొనుటకు ప్రభుత్వమునకు ఎటువంటి అభ్యంతరము ఉండదని అడిషినల్ అడ్వకేట్ జనరల్ వాదించెను . కాంట్రాక్టు చట్టములోని 70వ విభాగము ప్రకారము ప్రభుత్వమువారు వారి ఇచ్ఛ ప్రకారము నష్టపరిహారము చెల్లించనూ వచ్చును. లేదా కాంట్రాక్టరుకు వస్తుసామగ్రిని తిరిగి ఇచ్చివేయుట కూడా చేయవచ్చును.

**19.** వడ్డీ విషయమైన హక్కును గూర్చి కోర్టువారు **గుజరాత్ వాటర్ సప్లై &సేవరేజ్ బోర్డు యూనిక్ ఇరెక్టర్స్ (గుజరాత్) (ప్రే) లిమిటెడ్. &అనదర్** ఎ.ఐ.ఆర్ 1989 ఎస్.సి. 973లో ప్రచురణ కాబడిన కేసుపై ఆధారపడిరి . ఇక్కడ ఆర్బిట్రేటరు రెఫరెన్సు తేది . 26-04-1988గా లిఖించెను . మరియు అవార్డు తేది. 23-08-1988కానీ అట్టి కాలవ్యవధికి చెల్లించవలసిన పైకముపై వడ్డీని మంజూరు చేయుటకు ఆర్బిట్రేటరుకు అధికారము లేదని గమనించిరి . అందువలన కోర్టువారు 26-04-1988 నుండి 23-08-1988 వరకు చెల్లించవలసిన వడ్డీని మంజూరు చేస్తూ ఇచ్చిన అవార్డును రద్దు చేసెను . అయితే మిగతా వడ్డీ పైకమును గూర్చిన అవార్డుతో ఏకీభవిస్తూ , దానిని యధాతధముగా ఉంచెను . నికరముగా తేలిన ఫలితమేదనగా , కోర్టువారు వాది యొక్క కేసులను , కొంతవరకు ఒప్పుకొనుచూ , వాదికి అనుకూలముగా అవార్డులను సవరణ చేసెను . మరియు మేము పైన పేర్కొన్న అవార్డులను రద్దు చేయగోరి ప్రతివాది దాఖలు చేసిన పిటిషనులను కోర్టువారు ఆమోదించిరి.

## ఉన్నత న్యాయస్థానము వారి పరిశీలన

**20.** వివాదాస్పద తీర్పులో , కోర్టువారు ప్రతివాది – స్టేట్ దాఖలు చేసిన అప్పీళ్ళును ఆమోదిస్తూ , వాది వేసిన రివిజన్లు రద్దు చేసెను.

**21.** హక్కు నెం – III గా చూపబడిన , ఆహార ధాన్యములు సరఫరా చేయకపోవుట గూర్చి చేసిన పరిశీలన ఈ క్రింది విధముగా నున్నది.

ఆహార ధాన్యములు సరఫరా చేయాల్సిన పూర్తి భాధ్యత ప్రభుత్వము వహించదను విషయమును ప్రక్కన పెడితే , అతను అట్టి సరఫరా స్వయంగా చేసి ఉండవలసినది . కాంట్రాక్టరు ఆహార ధాన్యములు ప్రభుత్వము సరఫరా చేయాలని, అదే షరతుపై ఆధార పడెను . కానీ, ఆహార ధాన్యములు అందుబాటులో ఉంటేనే సరఫరా చేయాలని స్పష్ట పర్చూచూ , అట్టి షరతు కుదించబడినది. కాబట్టి ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నప్పటికి ప్రభుత్వము సరఫరా

చేయలేదని చెప్పినకాంట్రాక్టరు వాదన తేలిపోతుంది . ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నవనుటకు సాక్ష్యము లేదు . చివరకు కాంట్రాక్టరు కూడా రుజువు చేయలేకపోయెను . కాబట్టి నష్ట పరిహారమును నిబంధన 59 నిరోధించును.

**22.** నెం. IVను పరిశీలించిన ఉన్నత న్యాయస్థానము ఈ క్రింది అభిప్రాయమును వెలిబుచ్చెను.

"హక్కు నెంబరు. 4లో సిమెంటు సరఫరా చేయనందున స్వయముగా సిమెంటు కొనుగోలు చేసినందున ఆ ధరను తిరిగి చెల్లించాలని కోరబడినది . ఇది కూడా ముందు పేర్కొన్న హక్కు వంటిదే. ఈ విషయములో కూడా నష్టపరిహారం చెల్లింపును నిబంధన 59 నిరోధించ లేదని నిరూపించుటకు కాంట్రాక్టు తరుపున ఎటువంటి విషయ వివరణ ఇవ్వలేదు.

**23.** హక్కు నెం . I –అధిక సీసము గూర్చి స ంబంధించినది. దాని విషయము ఉన్నత న్యాయస్థానము ఈ విధముగా పేర్కొనెను:

" హక్కు నెం .1– అధిక సీసము 4కి.మీ కు రాయి మరియు లోహమునకు సంబంధించినది. ఇది కూడా కాంట్రాక్టరు ఫిర్యాదు చేసినట్లుగా డిపార్ట్ మెంట్ పై ఆరోపించుదగు ఆలస్యము, పొరపాట్లు మరియు నిబంధనలు మీరుట అను వాటికి అన్వయించదగినవి. కాబట్టి, నిబంధన 59 యొక్క హద్దుల పరిధిలో నష్టపరిహారము మరల అడ్డగించబడును. హక్కుల నెం.2,5,3,4, మరియు 1 నిబంధన 59 ద్వారా నిరోధించబడునని తెలుసుకొంటిమి. అది సమర్ధించదగినదా, కాదా తెలుసుకొనుటకు మూలాధారమును పరిశీలిస్తే, నిబంధన 59 ప్రకారము అట్టి హక్కులు చెల్లనేరవని సర్వోన్నత న్యాయస్థానము రామనాథ్ ఇంటర్నేషనల్ కంస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (2సూప్రా)లో పైన పేర్కొన్న తీర్పులో వ్యక్త పర్చిరి. ''

**24.** హక్కు నెంబర్లు 2,5,3,4,1, మునుపు చూచిన రీతిగా నిబంధన 59 క్రిందకు వచ్చును . చివరకు ఈ విధముగా నిర్ణయించిరి.

"తెలియజేసిన కారణములను ముఖ్యముగా అట్టి నిర్ధిష్ట సంగతిని గూర్చి అపేక్సు కోర్టు వారిచ్చిన అధికార ఉత్తర్వులు పరిశీలించిన తరువాత, కాంట్రాక్టరు కోరిన హక్కులు న్యాయ సమ్మతము కావని మా అభిప్రాయము, అందువలన ఆర్బిట్రేటరు వెలువరించిన రెండు

అవార్డులు తేది. 19-06-1985 మరియు 19-06-1968 మరియు హక్కు నెంబర్లు 1,2,3,4,5,7కు సంబంధించిన అవార్డుల గూర్చి తేది . 07-10-1988, ఓ.పి. నెం.118లో ఇచ్చిన తీర్పు మరియు డిక్రీని రద్దు చేయడమైనది. ప్రధానమైన హక్కు గూర్చిన కేసు కొట్టి వేయబడినందున వడ్డీ గూర్చి ఎలాంటి అవార్డుకు తావు లేదు.

## తీర్పులు మరియు పరిశీలనలు:-

**25.** వివాదాస్పద తీర్పు నిబంధన 59 పై ఆధారపడినది కావున దానిని అట్టి దానికి అన్వయించుట అవసరము, అది ఈ క్రింది విధముగా ఉన్నది.

"59 ఆలస్యము మరియు సమయమును పొడిగించుటపని విషయములో జరిగిన ఆలస్యము, అవరోధముల గూర్చి ఎలాంటి కారణములున్ననూ, నష్టపరిహారము చెల్లించరు. అయిననూ. ఇక్కడ వివరించిన విషయములకు మినహాయింపు కలదు . సరియైన కారణమున్నపుడు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు గాని అట్టి అధికారమును పొందిన వారు గాని సమయమును పొడిగించుటకు అనుమతి నొసగెదరు . తప్పనిసరి ఆలస్యములు కొన్ని కారణాల ఫలితంగా జరిగినవని అవి నిస్సందేహముగా కాంట్రాక్టరు ఆధీనములో లేవని ఎక్జిక్యూటివ్ ఇంజనీరు అభిప్రాయపడినపుడు ఆలస్యము , అవరోధము యొక్క కాలవ్యవధిని పరిగణించి , వ్రాత పూర్వక సూచనల ద్వారా 25% శాతము అసలు పని కాలము నష్టపోయినదని తెలుపును . ఎక్జిక్యూటివ్ ఇంజనీరు అవసరమైన సూచనలను ఇవ్వనందున ఆలస్యము మరియు అవరోధము కాంట్రాక్టరుకు కలిగినచో, ఆ ప్రదేశములో గల సూపరింటెండింగు ఇంజనీరు వారిని అట్టి ఆలస్యమును పరిగణించమని కోరే హక్కు కాంట్రాక్టరుకు కలదు . మరియు అట్టి సూపరింటెండింగు ఇంజనీరు వారిదే తుది నిర్ణయము. దానినే అమలు చేయవలెను. కాంట్రాక్టరు పైన పేర్కొన్న ఏదైనా ఆలస్యము గాని , అవరోధము గాని , కలిగినచో, తన వివరణను వ్రాత పూర్వకమైన హక్కులుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు సమర్పించవలెను . మరియు అట్టి వ్రాత పూర్వక వివరణ అది ప్రారంభించబడిన 14 రోజులలోగా దాఖలు చేయవలెను . లేనిచో కాలవ్యవధిని పొడిగించుటకు అనుమతినీయరు. పని కొనసాగించునపుడు అధీకృత సవరణలు గాని, చేర్పులు గాని, చేసినపుడు అట్టివి సముచితమైనవేనని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అభిప్రాయపడినపుడు దాని ఫలితముగా కాలవ్యవధి పెంచుతూ వ్రాత పూర్వక అనుమతిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గాని లేక అట్టి అధికారము గల వారెవరైనా అధీకృత మార్పులు , లేక చేర్పులు చేస్తూ ఉత్తర్వులు ఇయ్య వచ్చును."

**26.** ఏ కారణము చేతనైనా పనిలో జాప్యము గాని అవరోధము గాని లేక మరేదైన కారణముతో కాంట్రాక్టరు నష్టపరిహారము కోరడము అనుమతించకూడదని మా అభిప్రాయము . దీనిని ఇంకా వివరించాలంటే, పనిలో జాప్యము జరుగుటకు కారణము కొంత వరకు గాని , పూర్తిగా గాని యజమాని అనగా ప్రతివాదికి ఆపాదించబడినపుడు నష్టపరిహారము పొందే హక్కు తీసివేయబడును , అదే విధముగా యాజమాని పనికి ఆటంకముగా ఉన్నపుడు కాంట్రాక్టరు నష్టపరిహారము కోరుటకు నిషేదించబడును. కాంట్రాక్టరు వలనే పనిలో జాప్యము జరిగినపుడు అతను నష్టపరిహారముకు అర్హుడు కాదు, ఎందుకనగా, అతను తను చేసిన తప్పు ద్వారా లాభము పొందును . ఏ కారణము చేతనైననూ జాప్యము జరిగినచో నష్టపరిహారము రాదు . ఒకొక్కసారి పనిలో జరిగే జాప్యం యజమాని వైఫల్యము వలన కాకపోవచ్చును. ఒక వేళ ప్రకృతి వైపరీత్యాల వలన కూడా పనిలో జాప్యము జరగవచ్చును . అటువంటి సందర్భాలలో కూడా , నిబంధన నెం .59 కాంట్రాక్టరు యొక్క అట్టి హక్కును నిర్భందించును. ఈ వివరణ ఎలాంటి కారణము వలనైననూ జరిగే జాప్యములు' అనే మాటలకు పూర్తి స్వేచ్ఛ నిచ్చుచున్నది. అలాగే, ఏ కారణము చేతనైననూ పనికి ఆటంకము కలిగినచో నష్టపరిహారము కోరే హక్కు ఉండదు.

**27.** నిబంధన 59 యొక్క శీర్షిక – 'జాప్యములు మరియు కాలవ్యవధి పెంపు'. పనిలో జాప్యములు, అవరోధములు ఉన్నపుడు నష్ట పరిహారమును అనుమతించరు , ఏమైననూ, నిబంధన 59 సహేతుకమైన కాల పరిమితిని అనుమతించును , కాంట్రాక్టరు వలన నిరోధించబడలేని విషయముల వలన జాప్యము జరిగినచో హేతుబద్ధమైన కాలవ్యవధి పెంపు కోరినపుడు అది అనుమతించబడును . ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు యొక్క వ్రాత పూర్వక సూచనల వలన నిర్ణీత కాలవ్యవధికి జాప్యము గాని , అవరోధము గాని కలిగినచో, పోగొట్టుకొనిన అసలు పని కాలమునకు 25% ఎక్కువ సమయముగా పరిగణించి అనుమతి నీయవచ్చని నిబంధన 59 తెలియజేయచున్నది. ఒకవేళ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అవసరమైన సూచనలు ఇచ్చుటలో విఫలము చెందుట వలన కాంట్రాక్టరుకు పనిలో జాప్యము మరియు అవరోధము కలిగినచో , కాంట్రాక్టరు ఆ ప్రదేశ సూపరింటెండింగ్ ఇంజనీరు గారిని జాప్యము యొక్క పరిగణన కొరకు సూచనలు ఇమ్మని కోరే హక్కు కాంట్రాక్టరుకు కలదు . అయితే జాప్యము యొక్క వివరణను వ్రాత పూర్వకముగా సూపరింటెండింగ్ ఇంజనీరు గారికి సమర్పించవలెను. అదియు ప్రారంభించిన 14 రోజులలోగా ఇవ్వవలెను. లేనిచో కాలవ్యవధి పెంపుకై అనుమతి నిరాకరింపబడును. మరియు పని కొనసాగించు చున్నపుడు ఏమైనా అధీకృత మార్పులు , చేర్పులు జరిగినచో అట్టివి కాలవ్యవధిని పెంచుట అవసరమని సమర్ధించినపుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గాని, లేక అట్టి అధికారము కలిగిన వారు గాని అట్టి మార్పులు చేర్పులు అవసరమని వ్రాత పూర్వకముగా తెలుపవలెను. సంక్షిప్తముగా చెప్పాలంటే, నిబంధన 59 పనిలో జరిగే జాప్యము వలన గాని, అవరోధము వలన గాని , కాలవ్యవధిని పెంచుటకు అనుమతించును . గాని, జాప్యము వలన గాని, అవరోధము వలన మరే ఇతర కారణముల వలన గాని నష్టపరిహారము ఇచ్చుట నిషేదించును.

**28.** నిబంధన 59 యొక్క పూర్తి పరిధిని మనము స్పష్టముగా తెలిసికొని నందున నిబంధన 59ని హక్కు నెం . 1తో ఉన్నత న్యాయస్థానము జత చేయుట సరియైనదా , కాదా అని లోతుగా విశ్లేషించవలెను. మరియు అట్టి హక్కును నిబంధన 59 నొక్కి పెట్టినదా అని పరిశీలన చేయవలెను.

**29.** మనము ఇంతకు ముందే చూచిన రీతిగా హక్కు నెం .1 –అధిక సీసముకు సంబంధించినది . అనగా పని చేయుటకు కావలసిన రాయి , లోహమును పని స్థలమునకు దూరముగా ఉన్న రాళ్ళు గని నుండి తెచ్చుటకు కావలసిన అధిక సీసముకు సమబంధించినదిఇట్టి హక్కుతో ఏ కారణము చేతనైననూ పనిలో జరిగే జాప్యమును నిబంధన 59కి లోబడి యుండే అర్ధముతో జత చేయరాదని మా అభిప్రాయము. ఫిర్యాది–కాంట్రాక్టురు నిర్ధిష్టమైనదియు , పని స్థలమునకు దగ్గరగా ఉన్న గని నుండి సామగ్రిని రవాణా చేయవలసి ఉన్ననూ , అతను దూరముగా ఉన్న గని నుండి రాయి మరియు లోహమును పని స్థలమునకు రవాణా చేసుకోవలసి వచ్చినది . అందుకు సంబంధించి నష్టపరిహారమును ఇప్పించమని హక్కుగా ఫిర్యాది –కాంట్రాక్టురు కోరుచున్నాడు . ఫిర్యాది ఈ విషయమై ఖర్చు చేసిన మొత్తము మీద ఆధారపడి ఇట్టి హక్కును ఆశించెను . పనిలో జాప్యము నిబంధన 59లోని రెండవ భాగములో చెప్పిన ఏ కారణము చేతనైనా పనికి అవరోధము కలుగుట అనునది ఇక్కడ బలముగా లేదు . కాబట్టి ఇట్టి హక్కు నిబంధన 59 వలన నిషేధించబడునా , కాదా అనేడి విషయముపై మాత్రము మా దృష్టిని హాయిగా కేంద్రీకరించ వచ్చును . ఈ కేసులో మేము గమనించదగినది ఏమిటంటే, నిజానికి కాంట్రాక్టరు ఎదుట నిబంధన 59ని నిక్కి చెప్పలేదు మరియు దాని విషయము గంభీరముగా ఒత్తిడి చేయలేదు . ఉపన్యాయ సభలో దాఖలు చేసిన ప్రతి ప్రమాణ పత్రము (కౌంటర్ అఫిడవిట్ )లో కూడా ఇట్టి వాదనపై ఒత్తిడి లేదు . కానీ అడిషనల్ కౌంటర్ అఫిడవిట్ లో నిబంధన 59 గూర్చిన వాదన స్టేట్ తరపున వినిపించినది . ఆర్బిట్రేటరు కాంట్రాక్టుకు సంబంధిత వ్యక్తి కావున అతను కాంట్రాక్టుకు లోబడి వుండును . కానీ తరువాత అభ్యంతరము తెలిపిననూ, అట్టి వాదనను మేము త్రోసిపుచ్చలేము . ఎందుకనగా ఈ విషయము దాని మూలముతో ముడిపడినది నిబంధన 59 యొక్క ప్రభావము హక్కు నెంబర్లు 2 మరియు 5 లపై గలదని ఉన్నత న్యాయస్థానము యొక్క అభిప్రాయమును మేము ఆమోదించుచున్నాము. ఫిర్యాది ఇట్టి హక్కుల గూర్చి మా వద్ద కూడా ఒత్తిడి చేయలేదు . కానీ, ప్రతివాది తరపున వాదన మాత్రము ఇలా ఉన్నది . అసలైన కాలవ్యవధిని మించి ఫిర్యాది ప్రకటించుకొనిన రీతిగా భారీ పైకమును ఇచ్చుట వలన నిబంధన 59 ఉనికి కోల్పోవును.

**30.** కాంట్రాక్టులో గల అసలైన కాలవ్యవధిని అధిగమించి ( అనగా పని స్థలమును అప్పగించినప్పటి నుండి 18 నెలల కాలము వరకు ) హక్కు నెంబర్ .1 పొడిగించబడును. నిజమని అంగీకరించిననూ, ఇట్టి హక్కు ఏ కారణము వలనైనా పనిలో జాప్యము కలుగుట గూర్చి

అనుమతించబడదు. మరొక విధంగా చెప్పాలంటే , ఫిర్యాది కాంట్రాక్టులో చెప్పిన నిర్దిష్టమైన గని నుండి రవాణా చేయలేకపోవుటచే , పని స్థలమునకు దూరముగా ఉన్న గని నుండి సరుకును రవాణా చేయుట వలన ఇట్టి హక్కును కోరడమైనది . కాంట్రాక్టు ప్రకారము నిర్ణీత కాలవ్యవధి అయిననూ లేక కాంట్రాక్టు పరిమితికి మించినదైననూ , ఫిర్యాది పని స్థలమునకు దూరముగా ఉన్న గని నుండి సరుకును రవాణా చేయవలసి వచ్చెను , కావున అతనికి , ఖర్చు పెట్టిన అసలు ధర కంటే ఎక్కువైన పైకమును సరిచూచి ఇవ్వవలెను , చివరగా అధిక సీసము ఏ ధర ప్రకారము చెల్లించవలెనో అట్టి ధరకు ఫిర్యాది అర్హుడని ఆర్బిట్రేటరు ఇచ్చిన అవార్డుతో సివిల్ కోర్టు వారు ఏకీభావించుచున్నారా లేదా అన్నది గమనించవలెను . చట్టరీత్యా ఇవ్వబడిన అవార్డు గూర్చి జోక్యము చేసికొనుటకు మనకు అధికార పరిధి కలదా అనే విషయము మనమిక్కడ గుర్తించుకోవాలి. ఏవిధమైన ఆధారము లేకుండానే నష్టపరిహారమును క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15 రూపాయలుగా ఆర్బిట్రేటరు లెక్కించెనా ? అతనేమైనా కాంట్రాక్టు నిలుపుదలను ఉపేక్షించెనా ? వస్తుసామగ్రి వెలను తిరిగి నిర్ణయించి , ప్రత్యామ్నాయముగా ప్రవేశ పెట్టి , అవార్డును దాని యోగ్యతపై సవరణ చేయుటకు సివిల్ కోర్టుకు అధికారము కలదా ?

**31.** ఈ సందర్భముగా ఒక అవార్డును సవాలు చేసినపుడు చట్టములోని నిబంధనలు ప్రకారము కోర్టుకు గల అధికారములను గమనించవలెను . ఆర్బిట్రేషను చట్టము, 1940లోని విభాగము 15లో ఈ విధముగా పొందుపరచిరి.

" 15. అవార్డును సవరించుటకు కోర్టుకు గల అధికారము : కోర్టు తన ఉత్తర్వు ద్వారా ఒక అవార్డును సవరించవచ్చును, లేక సరిదిద్దవచ్చును.

(ఎ) అవార్డులోని కొంత భాగము ఆర్బిట్రేషను గూర్చి కానిచో అట్టి భాగము తక్కిన భాగము నుండి విడదీయవచ్చును. ఆ విధముగా విడదీసినపుడు అసలు అవార్డులోని నిర్ణయమును ప్రభావితము చేయరాదు: లేక

(బి) అవార్డు అసంపూర్తిగా రూపు దాల్చినపుడు లేక అవార్డులో స్పష్టమైన దోషము దొర్లినపుడు అవార్డులోని నిర్ణయమునకు భంగము కలగని రీతిగా అవార్డును సవరించవచ్చును.

(సి) వ్రాత పూర్వకమైన దోషము గాని , అనుకోకుండా కొంత విడిచి పెట్టుట వలన జరిగిన తప్పు గాని ఉన్నచో, అవార్డును సరిచేయవచ్చును."

**32.** ఆర్బిట్రేషను చట్టములోని నిబంధన 16 అవార్డును తిప్పిపంపుట గూర్చి తెలియజేయును . తిరిగి పంపించుట అనునది మేము సూటిగానే వ్యతిరేకించు చున్నాము . ఎందుకనగా, కాలాతీతము కావచ్చును. మరియు ఆ అవార్డు ఇచ్చిన ఆర్బిట్రేటరుకు అట్టి అవార్డును సరిచేయుటకు తిరిగి పంపిననూ, అతడు అందుబాటులో లేకపోవుట జరుగును . చట్టములోని నిబంధన 15 విషయానికి వస్తే, అవార్డులోని కొంత భాగము ఆర్బిట్రేషనుకు సంబంధించినది కానిచో అట్టి భాగము నుండి మిగిలిన భాగము విడదీసి , అవార్డును సవరణ చేయుటకు కోర్టుకు అధికారము కలదు . ఆర్బిట్రేషను యొక్క సభలో ఇరువైపుల కక్షిదారులు కూడా అధిక సీసము కొరకు డబ్బు చెల్లించాలని కోరలేదు . కావున ఇక్కడ స్పష్టముగా క్లాజు (ఎ) అమలు చేయబడును.

**33.** క్లాజు (సి) ప్రకారము ఆఫీసువారి వలన ఏదైనా తప్పు దొర్లిన లేక అనుకోకుండా విషయము వదిలి వేసినా లేక దానిని గమనించకుండా విడిచి పెట్టినచో అట్టి అవార్డును సవరించవచ్చును . ఈ కేసులో అట్టి ఆఫీసువారి పొరపాట్లు గాని , చూడకుండా కొంత వదిలి వేయుట గాని , గమనించకుండా కొంత విడిచిపెట్టుట గాని , జరగలేదని నిస్సందేహముగా చెప్పవచ్చును . చివరగా, అవార్డు అసంపూర్ణముగా చూపించబడినపుడు అటువంటి కేసులో కూడా అవార్డును సవరించుటకు కోర్టుకు అధికారము కలదు . ఈ కేసులోని అంశములు సందర్బోచితము కావని రూఢిగా చెప్పవచ్చును . అయితే, అవార్డులో స్పష్టమైన దోషము కన్పించినపుడు అవార్డులోని తీర్పుకు ఆటంకము కలిగించకుండా అవార్డును సవరణ చేయవచ్చును . కోర్టుకు సవరణ చేస్తే అధికారము కలదు . సబ్ కోర్టు ధరను నిర్ణయిస్తూ కొనుగోలు విషయము సవరణ చేసినపుడు ఆర్బిట్రేటరు యొక్క తీర్పు భంగము కాగలదు . క్యూబిక్ మీటరు ఒక్కింటికి ధర 15 రూపాయలుగా కొనుగోలును లెక్కించినా కూడా అది ఆర్బిట్రేటరు యొక్క తీర్పులో ముఖ్యమైన భాగము కానేరదు.

34 .పైన పేర్కొనిన చర్చను బట్టి మరియు అవార్డును సవరణ చేసే అధికారము లేదను సంగతిని బట్టి హక్కు నెం . 1 పరంగా ఆర్బిట్రేటరు జారీ చేసిన అవార్డును సవరణ చేసిన సివిల్ కోర్టుకు చట్ట రీత్యా అట్టి వెసులు బాటు కలదా అని మేము పరిశీలించవలెను.

35. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధరలను స్పష్టముగా ఇచ్చేననియు ఆర్బిట్రేటరు అవార్డులో ఈ క్రింది విధముగా పరిశీలించెననియు ఫిర్యాది వాదన :

“2.4 హక్కుదారుడు క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15 రూపాయలు కోరెను .గౌరవ ఆర్బిట్రేటరు వాల్యూమ్ 2 పేజీ 283లో ఈ విధముగా పరిశీలించెను :

“ ధరలు పెరుగుటను బట్టి , నిజానికి డిపార్ట్ మెంట్ వారే, సి.ఇ. గారి లేఖ నెం. 87లో పెరిగిన ధరలను మంజూరు చేయవలెనని ప్రభుత్వమునకు సిఫారసు చేసిరి. కాంట్రాక్టరు కోరిన అధిక ధర సరి కాదని అనలేదు. డిపార్ట్ మెంట్ వారు ఎక్కడా విబేధించలేదు . మరియు పనికి తగిన ధర గానే వారు తెలిపిన రీతి గాను , దాని స్వభావమును బట్టియు ఆమోదించెను . కాంట్రాక్టు చట్టము, విభాగము నెం .70 ప్రకారము వారి కోరిక ఆమోద యోగ్యము మరియు చట్టరీత్యా మంజూరు చేయుటకు యోగ్యమైనది . కాంట్రాక్టరు యొక్క హక్కు ధరల కొరకు అనగా క్యూబిక్ మీటరు ఒక్కంటికి 15 రూపాయలుగా ఇవ్వవలెనని కోరుటను హేతు బద్ధమైనది గాను చట్టబద్ధమైనది గాను నేను గమనించితిని.”

ఒడంబడిక నెం. 10 కొరకు అవార్డులో 7,68,825/– రూపాయలు మంజూరు చేసిరి.

ఒడంబడిక నెం. 11 కొరకు 12,38,250/– రూపాయలు అవార్డు నిచ్చిరి.

ఒడంబడిక నెం . 14 కొరకు ఇచ్చినది 9,59,325/– రూపాయలు. మొత్తము అవార్డులో మంజూరైనది 29,66,400/– రూపాయలు. ”

36. ఆ సమయమునకు ప్రామాణిక ధర క్యూబిక్ మీటరు ఒక్కొంటికి 13.75గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర్కొనిననూ , డిపార్ట్ మెంటు వారు కోరిన రీతిగా క్యూబిక్ మీటరు ఒక్కొంటికి 15 రూపాయల ధరను ఆమోదించిరి . అధికమైన సీసము ఆమోదిస్తే , ఒడంబడిక కాలవ్యవధిని అధిగమించునని ఆర్బిట్రేటరు, సబ్ కోర్టు గమనించిరని ఫిర్యాది యొక్క వాదన.

37. కాంట్రాక్టరు కోరిన రీతిగా క్యూబిక్ మీటరు ఒక్కంటికి 15 రూపాయలు డిపార్ట్ మెంటు వారు ఆమోదించిరి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సూపరింటెండింగ్ ఇంజనీరుకు తేది . 23–11–1982 నాడు వ్రాసిన లేఖ ద్వారా ఈ విషయము స్పష్టమైనది.

38. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తేది . 23–11–1982 నాడు సూపరింటెండింగ్ ఇంజనీరుకు వ్రాసిన లేఖను ఫిర్యాది ఆధారముగా చేసికొనేను .ఆ లేఖలో గల సారాంశమును ఈ దిగువ దానిలో మనము చూడవచ్చును.

“ నిర్ధిష్టమైన గని నుండి మాత్రమే శ్రీ . డి.వి. కృష్ణా రెడ్డి &కం., వారు రాయిని సరఫరా చేసుకొని వారి రెండు కాంట్రాక్టుల యొక్క ఏడు పనులనిమిత్తము ఉపయోగించుట సాధ్యమేనని గ్రహించిన అను భవమును బట్టి చెప్పుచున్నాము. శ్రీ.కె, మరప్పన్ గని నుండి తెప్పించిన

రాయి 3.45కి.మీ ఎమ్ .ఆర్+ 1.447 కె.ఎమ్.సిటి. దూరములో ఉన్నది . అతను మొత్తము లోహమును మరియు రాతిని పూర్తిగా ఈ గని నుండియే పొందుచున్నాడు. ”

39. ఆర్బిట్రేటరు, చెప్పబడిన ధర కంటే ఎక్కువగా ఊహించి క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15 రూపాయల ధరను నిర్ణయించుట ఏ విధముగా సబబుగా లేదని సబ్ కోర్టు అభిప్రాయపడెను . కాంట్రాక్టులోని నియమావళి ప్రకారము ధరలను నిర్ణయించాలని సబ్ కోర్టు గమనించనది . సబ్ కోర్టు ఒడంబడికలోని క్లాజును ప్రస్తావించెను.

**అట్టి క్లాజు ఈ క్రింది విధముగా చెప్పబడినది:**

“VII. ఎ) **<u>చేర్చబడిన వస్తువులకు పని తాలూకు ధరలకు లెక్క గట్టుటకు అవలంభించవలసిన విధానము :</u>**

ప్రధానమైన పనిని చేయించుటకు కావలసిన అదనపు వస్తువులు యొక్క ఆవశ్యకతను అనివార్యతను తెలియజేస్తూ కాంట్రాక్టరు దానికి సంబంధించిన ధరలను లెక్క గట్టుటను ఈ క్రింది వివరముగా తెలిపిరి :–

i) అసలైన ఒడంబడికలో చెప్పిన వస్తువుల స్థానములో వాటితో సమానమైన వస్తువులను చేర్చుట :–

ఒడంబడికలో నిర్ణయించిన ధరను కూడికలు , తీసివేతలు ద్వారా అట్టి సరిపోలిన వస్తువులకు నిర్ణయించుట, రాశి రీత్యా వస్తుసామగ్రి ధరలో గల తేడాను మరియు కొత్త వస్తువులతో పనిచేయు వారికి చెల్లించే జీతము మరియు వాటితో సమానమైన వస్తువులతో పనిచేయు వారికి చెల్లించే జీతములోని తేడాను ధరల పట్టికతో అన్వయి ంచి, అంచనా ప్రకారము మంజూరు చేసిన దానితో టెండర్లు సరిపోల్చి, కూడికలు, తీసివేతల తరువాత టెండర్ల శాతమును గణించవలెను.

II) కొత్త వస్తువులు (ఎ) సరిపోలిన వస్తువులు యొక్క ధరను అసలైన ఒడంబడిక నుండి ప్రత్యక్షముగా తీసివేయరాదు.

బి) ఒడంబడికలో పూర్తిగా లేని కొత్త వస్తువులు . అట్టి ధరలు అంచనా వేయబడిన ధరతో కూడిననూ, తీసివేసిననూ మొత్తము మీద టెండరు శాతమును, లెక్క గట్టే విధముగా ఉండాలి.

గమనిక: పేర్కొన్న I) మరియు II) మరియు ఎ ) & (II)బిలో అంచనా ధర అంటే అంచనా ప్రకారము మంజూరు ధర మరియు టెండర్లును సరిపోల్చు ధర . ఒకవేళ అటువంటి ధర అంచనా చేయబడకపోతే, అప్పుడు ధరల పట్టికను అన్వయి ంచి మంజూరు చేసిన అంచనా ధరతో టెండర్లను సరిపోల్చవలెను.

ఒడంబడికలో నియమించిన పరిమాణము కంటే అధిక పరిమాణము సామగ్రి, పని చేయుటకు కావలసినపుడు కాంట్రాక్టరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వ్రాతపూర్వక నోటిసు ఇవ్వవలెను, తదుపరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అధిక పరిమాణము పనిని జరిగించుటకు ముందుగా అధికారుల ఉత్తర్వులను పొందవలెను.

షెడ్యూలు 'ఎ' టెండరులో చూపిన అన్ని రకముల పనులకు కావలసిన అధిక పరిమాణముకు టెండరు ధర గాని, ఎస్ ఎస్ ధరలు, కూడికలతో గాని, తీసివేతలతో గాని మొత్తము మీద అధికముగా గల టెండరును అధీకృత అధికారి రెండింటిలో తక్కువైన ధరను ఆమోదించవలెను. ఎస్ ఎస్ ధరలనుగా టెండర్లను సరిపోల్చుటకు ఏర్పరచిన అంచనా ధరలు.

40. తదుపరి, ఎగ్జిబిట్ బి –3లో చేసిన అసలైన లెక్కలతో సబ్ కోర్టు అన్వయించినది . మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సూపరి ంటెండింగ్ ఇంజనీరుకు 23–11–1982 తేదిన వ్రాసిన లేఖను సబ్ కోర్టు పరిశీలించేను . ఫిర్యాది కూడా దానిపైనే ఆధారపడెను . 2 కి.మీ మరియు 6 కి .మీ యొక్క ధరలోని తేడా క్యూబిక్ మీటరుకు రూ 3–23 అనియు, ఆర్ ఆర్ రాళ్ళు మరియు స్వాప్ ( ఎస్.పి.ఎ ఎస్ ఎస్) మొదలగు వస్తుసామగ్రి రవాణా కొరకు క్యూబిక్ మీటరు ఒక్కింటికి రూ .9.81 అనగా 2కి.మీ సీసము ప్రామాణిక ధర ప్రకారము లెక్క గట్టిరి. మొత్తము మీద కోట్ చేసిన 8.80 రూపాయల అసలైన ధర నుండి 6కి.మీ సీసము యొక్క ధర 15 రూపాయలుగా నిర్ణయించిరి. ఫిర్యాది కోట్ చేసిన అసలైన ధర అంచనా ధర కన్నా సుమారు 10–12% శాతము తక్కువగా ఉన్నది . ఫిర్యాది కోట్ చేసిన ధర నుండి అంచనా ధరను తీసివేసినపుడు రూ 8.80 ధర వచ్చినది . 3.75 రూపాయలకు బదులు ఆర్బిట్రేటరు క్యూబిక్ మీటరు ఒక్కింటికి 24 రూపాయలు అవార్డులో మంజూరు చేసెను .అనగా ఎలాంటి తీసివేత లేకుండా ఆ ధర మంజూరు చేసెను . అధిక సీసముకు సంబంధించి చేర్చబడిన వస్తువులకు క్లాజును అన్వయించ వచ్చునా లేదా అని ఫిర్యాది తన వ్రాత పూర్వక పిర్యాదులో ప్రశ్నించలేదు. కాబట్టి, అధిక సీసము గూర్చిన హక్కు నిబంధన హక్కు నిబంధన ప్రకారము ఆచరించదగినదా కాదా అని మేము చూడనవసరము లేదు . అటులైనచో, 13.75 రూపాయలకు బదులు 15 రూపాయలు ఆర్బిట్రేటరు మంజూరు చేసిన సంగతి ఈ కేసులో గమనించవలెను . మరియు ఆర్బిట్రేటరు యొక్క అవార్డు మొత్తమును ఆమోదించవలెనని కోరిన పిర్యాదుతో ఏకీభవించవలెనా? లేదా ? కానీ, ఆర్బిట్రేటరు మొత్తము మీద క్యూబిక్ మీటరు ఒక్కింటికి 15

రూపాయలు మంజూరు చేసినా ? మరియు కాంట్రాక్టులో చెప్పిన అసలు సీసమునకు గల ధరకు ఫిర్యాది ఇది వరకే తీసుకొనెనా అను ప్రశ్నలు ఉత్పన్నమగును.

41. వాస్తవానికి, క్యూబిక్ మీటరు ఒక్కంటికి అధిక ధర 15 రూపాయలు చెల్లించాలని ఫిర్యాది కోరుట హేతుబద్ధము, చట్టబద్ధమని ఆర్బిట్రేటరు గమనించెను. ఫిర్యాది తయారు చేసిన ధరల పట్టిక ఆధారముగా మూడు వేర్వేరు కాంట్రాక్టులకు మూడు అవార్డులలో వేరు వేరు పైకమును మంజూరు చేసెను. ఇంధన ధరలు , వాహనములు మొదలగు వాని ధరలు పెరుగుట వలన రవాణా ఛార్జీలు విపరీతముగా పెరిగినవి. అందువలననే క్యూబిక్ మీటరు ఒక్కంటికి 15 రూపాయల ధరను ఇవ్వాలని కోరెను. పెరిగిన ధరల ప్రకారము చెల్లింపు కోరినచో క్లాజు 59 గంభీరముగా మారును, అధిక సీసము గూర్చిన కోరికను మేము నిరాకరించలేము . క్యూబిక్ మీటరు ఒక్కంటికి 15 రూపాయల ధర కోరుట ఒకవేళ ఇంతకు ముందే దానిని మించిన పైకమును తీసుకొంటే అది కాంట్రాక్టులోని నియమాల పరిధిలో ఉండును. సబ్ కోర్టు కూడా దానిని విడిచి పెట్టి అట్టి పైకమునే మంజూరు చేసినందున , దాని ప్రకారమే ఈ హక్కు క్రింద అవార్డు నిచ్చుటకు ఆలోచన చేసెదము . అనగా తేది . 13-11-1982 నాటి లేఖలో ఇచ్చిన ప్రకారము లెక్కించవలెను .దీనిని మరోలా చెప్పాలంటే , క్యూబిక్ మీటరు ఒక్కంటికి 13.75 రూపాయలు రవాణా చార్జీలుగా లెక్కలోనికి తీసుకొని దానిని అవార్డుగా నీయవలెను. చట్టములోని విభాగము 15 (బి) సవరణ చేయాలని గ్రహించిననూ , ఈ కేసులోని అంశముల ప్రకారము 142వ ప్రకరణము మీద ఆధారపడి ఈ హక్కు విషయములో సబ్ కోర్టు యొక్క నిర్ణయముతో ఏకీభవించుచున్నాము.

## హక్కు నెం. III

42. హక్కు నెం –III ను గమనిస్తే, ఆహార ధాన్యములు సరఫరా చేయకపోవుట గూర్చి ఆర్బిట్రేటరు జారీ చేసిన నష్టపరిహారపు అవార్డును సబ్ కోర్టు రద్దు చేసినది . స్టేట్ యొక్క ముఖ్య వాదన – ఆహార ధాన్యములు అందుబాటులో వుంటేనే సరఫరా చేయాలి . ఆ వాదనతోనే సబ్ కోర్టు ఏకీభవించెను . ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నప్పటికి సరఫరా చేయలేదని ఆర్బిట్రేటరు గమనించెను . కానీ, ఆర్బిట్రేటరు యొక్క పరిశీలన అసందర్భమని సబ్ కోర్టు అభిప్రాయపడెను . ఒడంబడిక ప్రకారము ఫిర్యాది పని వాళ్ళకు నిర్ధిష్టమైన పరిమాణము గల ఆహారమును సరఫరా చేయాలి . అది పనివాళ్ళ జీతములో భాగముగా ఉండును . కాబట్టి దానిని ఫిర్యాది ఈ హక్కులో తెలియజేసెను . పనివాళ్ళు కూడా అది వారికి లాభకరము కావున హక్కుగా కోరుచున్నారు . అందువలన ఫిర్యాది బజారు నుండి ఆహార ధాన్యములను , బజారు ధరకు తెచ్చి , పనివాళ్ళకు సరఫరా చేయవలసి వచ్చెను . దాని మూలముగా అధికమైన ఖర్చును భరించవలసి వచ్చెను . అలా చేయనిచో పనివాళ్ళు పని చేయుటకు సుముఖత చూపలేదని ఫిర్యాది తెలిపెను . ఒడంబడికలో ఆహార ధాన్యముల సరఫరా విషయములో

అసలు ఏయే నిబంధనలు గలవో గమనించవలెను . ఆహార ధాన్యముల గూర్చి ఒడంబడికలో గల క్లాజు గూర్చి ఈ విధముగా చెప్పబడినది.

**"ఆహార ధాన్యములు:**

1. పని కొరకు అంచనా ప్రకారము చేసే ఖర్చు సుమారు రూ. 1,16,15,713/- దానిలో 17,500 క్వింటాళ్ళ గోధుమలు క్వింటాలు ఒక్కింటికి 115/-రూపాయలు చెల్లించి, కాంట్రాక్టరుకు సరఫరా చేయవలెను . అదియును అందుబాటులో ఉన్నపుడు మాత్రమే సరఫరా చేయవలెను.అట్టి సరఫరా, పని నిమిత్తము నియమింపబడిన పనివారి జీతముగా వర్తించును.

2. దగ్గరలో గల ఎఫ్.సి.ఐ. వారి గోధుమల గిడ్డంగి నుండి పని చేయు స్థలమునకు గోధుమలను టెండరరు రవాణా చేయాలి . రవాణాకు అయిన ఖర్చులను , తక్కిన అవశ్యకమైన ఖర్చులను టెండర్ భరించవలెను . గోధుమలను తన స్వంత ఖర్చుతో సురక్షితముగా నిల్వచేసి, తన ఆధీనములో ఉంచుకొనుట టెండరు యొక్క బాధ్యత . మరియు పనివారికి చెల్లించే జీతము దృష్ట్యా గోధుమలు ధర కె .జి ఒక్కింటికి రూ . 1-25 పైసలు మించకుండ టెండరు చూడవలెను.

3. సంబంధిత ఇంజనీరు గారికి అవసరమైనప్పుడు ఆవర్జాకు సంబంధించిన రశీదులు పనివారికి చేసిన గోధుమల పంపకముల రశీదులు మొదలగునవి ఇచ్చే భాధ్యత కాంట్రాక్టరు వహించవలెను.

4. పని వాళ్ళకు ఇచ్చే గోధుమలను సమయానుకూలమైన పరిశీలన చేసిన తరువాత సంబంధిత ఇంజనీరు గారు కాంట్రాక్టరుకు సరఫరా చేసేదరు.

5. గోధుమల ధరలలో బజారులో వచ్చే హెచ్చు తగ్గులకు గాని, గోధుమలలో నాణ్యత లేకపోవుట వలనగాని , నష్టపరిహారము చెల్లించుటకు డిపార్ట్ మెంటువారు బాధ్యులు కారు. వారు సరఫరా చేస్తే, ఒప్పు కొనిన గోధుమల పరిమాణమును నిర్ణయించిన ధరకే కాంట్రాక్టరు తీసికొనుటకు బద్ధుడై ఉండవలెను , అదే విధముగా, పని యొక్క పరిధి పెరిగినందున అధిక మోతాదులో గోధుమలను ఇవ్వాలని కోరే హక్కు కాంట్రాక్టరుకు లేదు . మరియు డిపార్టు

మెంటువారు అధిక గోధుమలను సరఫరా చేయుటకు నిరాకరించినపుడు నష్టపరిహారము కోరినను డిపార్ట్ మెంట్ దానిని ఆమోదించదు.

6. గోధుములు అందుబాటులో గలవనియు, టెండరులో పేర్కొన్న ధరలకే కట్టుబడెనని , టెండరు తృప్తి చెందిన తరువాత అతను ఒడంబడికలో పొందుపరచిన నిర్దిష్టమైన విషయములు, షరతులను పాటించుచూ, పనిని పూర్తి చేయవలెను.

43. పనివారికి క్వింటాలు ఒక్కింటికి 125 రూపాయలు మించని ధరకు గోధుమలను సరఫరా చేయవలెను, గోధుమల యొక్క పరిమాణము పనివారికి సరఫరా చేయునపుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే ఆమోదించబడిన ధరలు మాత్రమే అమలు చేసేదరు.

44. అప్పీలు దారు ముఖ్యంగా ఈ క్రింది శీర్షికలో చూపిన వ్యవహార సంధానము పై ఆధారపడెను . అది ఈ క్రింది విధముగా పొందు పర్చబడినది.

"వ్యవహార సంధానములు:-

విచారణ కొనసాగింపులో, గోధుమలకు బదులు బియ్యమును సరఫరా చేయాలని ఈ సందర్భములో నేను అంగీకరించుచున్నాను . మరియు గోధుమలు గాని , బియ్యము గాని లేక అవి రెండు కలిపి 17,500 క్వింటాళ్ళు వరకు పనివారు పొందవచ్చును . మరియు ముతక బియ్యము ధర ఒక్కింటికి 115 రూపాయలు గాను సన్న బియ్యము ధర క్వింటాల్ ఒక్కింటిక 130 రూపాయలు గాను నిర్ణయించుటకు నేను అంగీకరించు

చున్నాను. ముతక బియ్యము ధర క్వింటాల్ ఒక్కింటికి 125 రూపాయలకు మించకుండా సన్న బియ్యము ధర క్వింటాల్ ఒక్కింటికి 140 రూపాయలకు మించకుండా పని వారికి సరఫరా చేయుటకు నేను అంగీకరించుచున్నారు ఆహార ధ్యానముల గూర్చి టెండరులో పేర్కొన్న షరతులు, నిబంధనలు ఏ మార్పులు లేకుండా, యధావిధిగా ఉండును. ఒక వేళ గోధుమలు లేక బియ్యము సరఫరా కొరత కలిగిన అనగా, వాటి కొలత 17,500 క్వింటాళ్ళతో సరిపోల్చితే తక్కువ సరఫరా జరిగినపుడు నష్ట పరిహారము చెల్లించ కోరెదను. "

45. ఇట్టి హక్కును ఉన్నత న్యాయస్థానము త్రోసి పుచ్చుటలో తప్పు చేసినదా అనెడి విషయమును ముందుగా పరిశీలించవలెను. అట్టి హక్కును ఉన్నత న్యాయస్థానము నిరాకరించుటకు గల కారణము ఈ క్రింది విధముగా నున్నది. "

1. ప్రభుత్వము మాత్రమే ఆహార ధాన్యములు సరఫరా చేయాలనియు అవి లేనిచో ఫిర్యాది ముందుకు పోలేదని మొత్తము బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఎక్కడా లేదు.

2. కాంట్రాక్టర్ ప్రత్యేకించి ఆధారపడిన నిబంధన ఏమిటంటే , ఆహార పదార్ధములు సరఫరా ప్రభుత్వము చేయవలెను . అయిననూ ఆహారపదార్ధములు అందుబాటులో ఉన్నపుడే సరఫరా చేయవలెనని చెప్పి అట్టి నిబంధనను సడలించిరి . కాబట్టి ఆహార పదార్ధములు అందుబాటులో ఉన్ననూ, ప్రభుత్వము సరఫరా చేయలేదన్న కాంట్రాక్టరు వాదనలో బలము లేదు.

3. దాని గూర్చి ఎలాంటి రుజువు లేదు. అసలు కాంట్రాక్టరు తరపున కూడా ఏమి రుజువు లేదు. కాబట్టి, అటు తర్వాతనే నష్ట పరిహారము, నిబంధన 59 యొక్క పరిధిలోనికి వచ్చునని ఉన్నత న్యాయస్థానము అభిప్రాయ పడెను.

46. ఉన్నత న్యాయస్థానము యొక్క అవగాహన ప్రకారము పనిలో జాప్యము జరిగినచో నష్ట పరిహారము ఇవ్వాలని లేదు . పనికి ఆటంకము జరిగిననూ , నష్టపరిహారము చెల్లించాలని లేదు . ఏది ఏమైనా, ఈ విషయమును విపులముగా పరిశీలించెదము.

47. మేము పరిశీలన కొరకు పంపిన , 'విషయ సంధానము ' శీర్షిక క్రింద గల కాంట్రాక్టులోని నిబంధన గూర్చి ఉన్నత న్యాయస్థానము పరిగణించలేదు . దానికి మారుగా , నిబంధనను పరిశీలించెను. ఆహార ధాన్యము అందుబాటులో ఉన్నప్పుడే సరఫరా చేయాలి అట్టి నిబంధన సూచించుట నిస్సందేహము , విషయ సంధానము జరిగిన పిదవ అట్టి నిబంధనలో ఈ క్రింది మార్పులు చేయబడినవి . గోధుమల, బదులు, బియ్యము గాని , గోధుమలు గాని పనివారికి నిర్ణయించబడిన ధరకే సరఫరా చేయబడుటకు ఫిర్యాది అంగీకరించెను . ఆహార ధాన్యముల విషయములో కాంట్రాక్టులో పొందుపర్చిన షరతులలో ఎట్టి మార్పు లేకుండా యధాతధముగా ఉన్నది. అనగా ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నపుడే సరఫరా జరుగును . మరియు నిబంధన (క్లాజు) ప్రకారము ఫిర్యాది నిర్ణయించబడిన ధరకే , అట్టి పరిమాణము గల ఆహార ధాన్యములు తీసుకొనుటకు తప్పక అంగీకరించవలెను . అయినప్పటికీ, గోధుమలు గాని , బియ్యము గాని , సరఫరాలో కొరత జరిగినపుడు ఒక ప్రత్యేకమైన మార్పును గమనించవచ్చును . అది ఏమనగా కొరతగా సరఫరా చేసిన ఆహార ధాన్యముల పరిమాణమును నిర్ధిష్ట పరిమాణమైన 17,500 క్వింటాళ్ళతో సరిపోల్చి పిర్యాదికి ఆ మేరకు నష్టపరిహారము కోరు హక్కు ఇయ్యబడినది . కాబట్టి, ఈ నిబంధన (క్లాజు) ఒక మార్పు తెచ్చుననియు, కానీ దానిని ఉన్నత న్యాయస్థానము గుర్తించలేదని మా అభిప్రాయము. ఉప న్యాయసభ (సబ్ కోర్టు ) వేరే కారణములు తెల్పినందున , ఉపన్యాయసభ (సబ్ కోర్టు) చెప్పిన విషయములను పరిశీలించవలెను.

48. నియమావళిని 'నెగోషియేషన్స్' ( సంధానము) శీర్షికతో సబ్ కోర్టు గుర్తించినది. దాని గూర్చి మేము తెలియజేసితిమి. కానీ, దానిలో ఆహార ధాన్యముల సరఫరాలో కొరత అనే షరతు ఉన్నపుడు మాత్రమే నష్టపరిహారము కోరే హక్కు ఉండును . నిర్ణీతమైన పరిమాణము గల ఆహార ధాన్యములు , పనివారికి నిర్ధిష్టమైన ధరకు సరఫరా చేయాలన్న షరతులు పొ ందుపర్చుట వలన అది ఒక భాధ్యతగా గుర్తింపు పొందినదని సబ్ కోర్టు యొక్క అభిప్రాయము. మరియు రాష్ట్రము ఆహార ధాన్యములను పనికి ఆహార ధాన్యముల పథకముతో భారత ప్రభుత్వము వారి ఉచిత ఆహార ధాన్యముల పథకము వలన రాష్ట్రమునకు లాభము కలుగును . మరియు అట్టి లాభమును పనివారు కూడా పొందెదరు . ఉపాది అవకాశములు కల్పించుటయు , కాంట్రాక్టరు ఈ షరతు ద్వారా ఎలాంటి లాభము పొందకూడదనియు పనికి ఆహార పథకము యొక్క ఉద్దేశ్యమని సబ్ కోర్టు అభిప్రాయపడెను . ప్రభుత్వము వారి నుండి తీసుకొనిన ఆహార ధాన్యములను , పనివారికి నిర్ధిష్ట ధరకు సరఫరా చేసిన ఆహార ధాన్యముల వివరములను కాంట్రాక్టరు లిఖిత పర్చవలెను . అంగడి ధరకు ఆహార ధాన్యములను కాంట్రాక్టరు అమ్మరాదు . ఆహార ధాన్యముల సరఫరా జరగనిచో , ఆహార ధాన్యముల గూర్చి పొందు పర్చిన షరతు రీత్యా కాంట్రాక్టరుపై ఎలాంటి భారము పడనందున అతడు సంతోషముగా ఉండగలడు. అయితే, ఫిర్యాది ఈ విషయములో లాభము పొందాలని చూస్తున్నాడు. ఒక నిర్ధిష్టమైన పరిమాణము గల ఆహార ధాన్యములను సరఫరా చేస్తాననే వాగ్ధానమేమియు లేదు . ఒక వేళ ప్రభుత్వము వారు ఆహార ధాన్యములను సరఫరా చేయనపుడు ఆహార ధాన్యములను పనివారికి సరఫరా చేసే బాధ్యత ఫిర్యాదికి లేదు . సబ్సిడి ధరకు సరఫరా అన్న ఆకర్షణీయమైన నిబంధననుసరించి, ఫిర్యాది తక్కువ ధరను సూచించెను. అందువలన అతడు నష్ట పరిహారమునకు అర్హుడు అన్న ఫిర్యాది యొక్క వాదనతో సబ్ కోర్టు ఏకీభవించలేదు . మరియు అది ఆకర్షణీయమైన క్లాజు (నిబంధన) కానందున ఫిర్యాది నష్ట పరిహారమునకు అర్హుడు కాదని గమనించిరి . మరియు ఇంజనీర్లు వ్రాసిన లేఖలలో ఇట్టి ఆకర్షణీయమైన నింబంధనను బట్టి కాంట్రాక్టరు తక్కువ రేట్లు కోట్ చేసినందున ఆర్బిట్రేటరు దాని ప్రకారమే అవార్డు నిచ్చేరని కోర్టువారు గమనించిరి . సంబంధిత ఇంజనీర్లు ఆహార ధాన్యములు ఉపయోగించుటకును కాంట్రాక్టరు వద్ద బహిరంగ అంగడిలో ఆహార ధాన్యములు కొనుగోలు చేయుటకు అనుమతి నిచ్చిన యెడల ఆ క్లాజు ఆకర్షణీయముగా ఉండును . కాంట్రాక్టు ప్రకారము పనివారికి ఫిర్యాది న్యాయమైన జీతములు ఇవ్వబద్దుడై ఉండాలి . (కాంట్రాక్టు క్లాజు ప్రకారము ఫిర్యాది న్యాయమైన జీతము కంటే తక్కువ జీతము ఇవ్వరాదు.)

49. డిపార్ట్ మెంటులోని అధికారులు 'పనికి ఆహారము' వారి లేఖలలో అపార్ధము చేసికొనిరని తెలిసినది. అట్టి లేఖలపై ఆర్బిట్రేటరు ఆధారపడి ఇంజనీర్లే కాంట్రాక్టు అను పదమునకు అర్ధము చెప్ప గల ప్రవీణులని తలంచెను, ఆహార ధాన్యములు విస్తారముగా ప్రభుత్వ అధీనములో ఉన్నవన్నది బొత్తిగా నిరాధారము. ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నావనుటకు రుజువుగా ఎగ్జిబిట్ ఎ – 22పై ఆర్బిట్రేటరు ఆధారపడుటను సబ్ కోర్టు న్యాయబద్ధము కాదని తెలియజేసెను . ఎగ్జిబిట్ ఎ –

22ను అనెక్సరుతో కలిపి సూచించెను . ఫిర్యాది పనివారి జీతములో కొంత భాగమును నిర్ధిష్టమైన ధరతో ఆహార ధాన్యముల రూపములో చెల్లించె దననియు, అట్టి ఆహార ధాన్యములు అధిక ధరకు కొని సబ్సిడి ధరలకు సరఫరా చేసేదనని పనివారికి వాగ్ధానము చేసెననియు ఫిర్యాది వాదన . కానీ, ఫిర్యాది అధిక ధరలకు బహిరంగ బజారులో ఆహార ధాన్యములు కొనుగోలు చేసి , సబ్సిడి ధరలకు పనివారికి సరఫరా చేసినట్లుగా ఎలాంటి రుజువును ఫిర్యాది ఆర్బిట్రేటరుకు చూపలేదని సబ్ కోర్టు గమనించినది. ఆహార ధాన్యములు సరఫరా చేసినపుడు సరియైన పంపకము జరిగినట్లుగా ఫిర్యాది ఒక ఆవర్జాలో లిఖించవలెను. అది బాధ్యత, కానీ అట్టి లిఖిత పుస్తకమును నిర్వహించ లేదన్న కారణమును సబ్ కోర్టు వెల్లడి చేసెను . ఆహార ధాన్యముల సరఫరా రూపములో జీతములో కొంత భాగము పనివారికి ఇచ్చుటకు ఫిర్యాది అంగీకరించుట నిజమైనను , ఫిర్యాది ఆ విధముగా పనివారి జీతము నిర్ణయించుట సరికాదు. ఈ పథకములో కూడా ఇది పొందు పరచలేదు . దాని మూలముగా కాంట్రాక్టరు లబ్ధి పొందును. అతడు న్యాయమైన జీతమును చెల్లించవలెను . వాటితో పాటు అదనపు సౌకర్యముగా సబ్సిడి ధరలకు ఆహార ధాన్యములు అందించవలెను . ప్రభుత్వము వారు ఆహార ధాన్యములు సరఫరా చేయనపుడు ఫిర్యాది పనివారికి ఆహార ధాన్యములు సరఫరా చేసే ప్రశ్నే రాదు . ఒకవేళ ప్రభుత్వము ఆహార ధాన్యముల సరఫరా చేయకపోతే , డిపార్టు మెంటు వారి వైఫల్యము మూలముగా ఆహార ధాన్యముల సరఫరా జరగకపోతే , దాని మూలముగా జరిగిన నష్టమును భరించే బాధ్యత ప్రభుత్వము వారిదే అన్న నియమము ఒడంబడికలో లేదని గమనించిరి . ఈ విషయములో ఆర్బిట్రేటరు అట్టి ప్రత్యేక విషయములో జోక్యము చేసికొనుట ద్వారా తన అధికార పరిధిని అధిగమించెను.

50. ప్రత్యేకముగా 'సంధానము' శీర్షిక క్రింద ఎలాంటి నిబంధనలను చూపలేకపోవుటయే , గోధుమలు లేక బియ్యము సరఫరాలో గల కొరత పట్ల నష్టపరిహారమును కోరుటకు వీలు కల్పించుచున్నదని సబ్ కోర్టు హేతుబద్ధముగా ఆలోచించినది. అట్టి గోధుమలు లేక బియ్యము యొక్క పరిమాణమును 17,500 క్వింటాళ్ళ పరిమాణముతో పోల్చిచూసిరి (ఒడంబడిక సంఖ్య 11/78-79), అనగా నిర్ణీతమైన ధరకు ఆహార ధాన్యముల సరఫరా చేయుట పనివారి జీతములో భాగమేననియు, ఆహార ధాన్యముల ఫుడ్ కార్పొరేషన్ గిడ్డంగి నుండి పనిస్థలమునకు ఫిర్యాది తెప్పించవలెననియు కక్షిదారుల ఆలోచన. ఫిర్యాది ఆహార ధాన్యములను పనివారికి సరఫరా చేయునప్పుడు అతడు కొంత ఖర్చు చేయవలసి ఉండును. కావున అట్టి ఆహార ధాన్యములను అధిక ధరలకు సరఫరా చేయవలెను. ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నపుడు నిస్సందేహముగా అట్లు జరుగును. కానీ, కాంట్రాక్టులో ప్రవేశ పెట్టబడిన క్లాజు ప్రకారము గోధుమలు లేక బియ్యము సరఫరాలో కొరత ఏర్పడినప్పుడు అనగా ఒడంబడిక ప్రకారము సరఫరా చేయుటకు నిర్ణయించిన పరిమాణముతో పోల్చినప్పుడు , ఫిర్యాది నష్టపరిహారమునకు అర్హుడు అన్న విషయమును సబ్ కోర్టువారు, ఉన్నత న్యాయస్థానమువారు మరచిరి.

51.కాంట్రాక్టర్– ఫిర్యాది ఆహార ధాన్యముల సరఫరా గూర్చిన క్లాజు (నిబంధన) ఒక ఆకర్షణీయమైన నిబంధనగా అనుకొనుటను సబ్ కోర్టు తప్పుపట్టినది . సబ్ కోర్టు వారి పరిశీలనతో మేము ఏకీభవించుచున్నాము. ఫిర్యాది దాఖలు చేసిన హక్కు వివరణలో అంతర్గతముగా తెలిపినవి ఈ క్రింది విధముగా ఉన్నవి.

"(ii) పైన తెలిపిన గోధుమల పరిమాణమును సరఫరా చేయు నిమిత్తము వేసిన టెండరు పత్రములు.దానిలో సరఫరాలో కొరత మూలముగా అయిన ఖర్చులు , రవాణా ఖర్చులు ప్రభుత్వము వారిచే నిర్ణయి ంచబడిన సరుకును నిల్వ చేయు పాత్రధరమరియుఅమ్మకపుపన్ను కాంట్రాక్టరు భరించవలెనని తెలుపబడెను .క్వింటాల్ ధర ఒక్కంటికి 125 రూపాయలు మించకుండా , కాంట్రాక్టరు, పనివారిఅవసరమునకు అనుగుణముగా గోధుమలు సరఫరా చేయాలని ఒడంబడికలోని షరతును విధించిరి . నిర్దిష్టమైన పరిమాణము గల గోధుమలధర క్వింటాల్ ఒక్కంటికి 115 రూపాయలకు కాంట్రాక్టరు, పనివారికి సరఫరా చేయవలెననియు , అట్టి సరఫరా , పని స్థలములో పనిచేయువారి జీతముగా కూడా పరిగణించుననిఒడంబడికలో పేర్కొనెను . ఈ క్లాజు విషయమై కాంట్రాక్టరు దాఖలు చేసిన అర్జీకిసంబంధించి , చర్చలు జరిగినవి . దానితో కాంట్రాక్టరు మరియు శాఖవారి మధ్య ఒకఒప్పందము కుదిరినది. దాని ప్రకారము గోధుమలు గాని , బియ్యము గానీ లేక రెండుకలిపి గానీ , తీసుకొని క్వింటాల్ కు నిర్ణీత ధర అయిన 115 రూపాయలుముతక బియ్యమునకు ,క్వింటాల్ ధర 130 రూపాయలు సన్న బియ్యముకుచెల్లించి , పనివారికి సరఫరా చేయవలెను . మరియు కాంట్రాక్టరు నిర్ణయించబడినధరలకే పనివారికి సరఫరా చేయవలెను.కాంట్రాక్టు ప్రకారము ఆహార ధాన్యములసరఫరాకు సంబంధించిన మిగిలిన షరతులు , నిబంధనలు అదే విధముగాఅమలులో ఉండును.

(iii) సూక్ష్మముగా చెప్పాలంటే , నిర్ణీత ధరలకు ఆహార ధాన్యములు , శాఖవారు కాంట్రాక్టరుకు సరఫరా చేయవలెనని కాంట్రాక్టు లో నిర్ణయము చేసిరి . అట్టి ఆహార ధాన్యముల ధరలు ఆహార ధాన్యములు బహిరంగ బజారు ధరలకు పోటీగా నిలుచును .ఇట్టి ప్రాముఖ్యమైన,ఆకర్షణీయమైన అంశమును ఆలోచించి కాంట్రాక్టరు ఎక్కువ పోటీ ధరకు టెండరును సమర్పించెను. శాఖవారు ఆహార ధాన్యములను నిర్ణీత ధరలకు సరఫరా చేయుట వలన ,వాటిని పనివారికి అందించి, కాంట్రాక్టరు లాభము పొందును.

52. పైన పేర్కొన్న అంశములు పరిశీలిస్తే , ఒక నిర్దిష్ట పరిమాణము గల గోధుమలను క్వింటాల్ ఒక్కింటికి 115 రూపాయల ధరకు కాంట్రాక్టరుకు సరఫరా చేయాలని టెండరు పత్రములో గలదు .

మరియు కాంట్రాక్టరు క్వింటాల్ ఒక్కింటికి 125 రూపాయల ధరకు పనివారికిసరఫరా చేయవలెను.తదుపరి,కాంట్రాక్టరు ఇచ్చిన అర్జీని పరిశీలించినప్పుడు కాంట్రాక్టరు మరియు శాఖవారు ఒక ఒప్పందము కుదుర్చుకున్నారు. దాని ప్రకారము పరిమాణమును కాంట్రాక్టరు ఆహార ధాన్యములు గోధుమల రూపములో గాని, బియ్యము రూపములో గానీ లేక రెండింటి రూపములో గానీ శాఖ నుండి పొందవలెను. అనగా 'సంధానము' శీర్షికలో గల నిబంధన గూర్చి తెలుపబడినది . సూక్ష్మముగా చెప్పాలంటే, ఆహార ధాన్యములు నిర్ణీత ధరలకు అనగా పోటీ ధరలకు సరఫరా చేయాలని ఒప్పందములో పేర్కొనిరి. అట్టి పోటీ ధరలు బహిరంగ బజారు ధరలకు పోటీగా ఉన్నవి. కాంట్రాక్టరు ఇట్టి ప్రాముఖ్యమైన , ఆకర్షణీయమైన అంశమును ఆలోచించి , ఎక్కువ పోటీ ధరకు తన టెండరును సమర్పించెను. కాంట్రాక్టరు, శాఖవారి నుండి లాభమును పొందుటకే ఆ విధముగా చేసేనని ఆరోపించబడినది.

53. ఫిర్యాది కూడా , గోధుమల సరఫరా కొరకు టెండరు పత్రములు సమర్పించబడినవి , అని గ్రహించెనని గమనించవలెను. టెండర్లను ఆహ్వానించుటలో కాంట్రాక్టు స్థిర పర్చబడినది .ఫిర్యాది అతి తక్కువ ధరకు తన టెండరును సమర్పించెను . అతను టెండరు సమర్పించు సమయమునకు సంధానము ద్వారా ఏర్పడిన ఒప్పందము గూర్చి అప్పుడు లేక పోవచ్చును . ఒక వేళ అదే జరిగితే , ఆహార ధాన్యములు అందుబాటులో ఉంటే గోధుమల ధర 115 రూపాయల చొప్పున సరఫరా చేయవలెనన్న మొట్టమొదటి టెండరు షరతులు అన్వయించబడును . ప్రభుత్వము వారికి ఆహార ధాన్యములు అందుబాటులో ఉండి , అవి ఫిర్యాదికి సరఫరా చేసినప్పుడు మాత్రమే పనివారికి ఫిర్యాది సరఫరా చేయవలెను . కాబట్టి కాంట్రాక్టరు తాను సమర్పించిన అర్జీ మరియు సంధానముల వలన క్లాజు (నిబంధన) వలన ఆకర్షింపబడిన టెండరును సమర్పించెనని ఫిర్యాది చేయు వాదన అసంబద్ధము, ఒకవేళ ఒప్పందము చేయునప్పుడు తన అర్జీ మరియు సంధానముల వలన బియ్యము లేక గోధుమలు సరఫరా మరియు మిగిలిన షరతుల గూర్చిన నిబంధన పొందుపర్చబడినదేమో . మరో విధముగా చెప్పాలంటే , ఫిర్యాది సుమారు 10 నుండి 12% శాతము అంచనా రేటు కంటే తక్కువ టెండరును వేసినప్పుడు 'సంధానము' నిబంధన అమలులో లేదు . కాబట్టి ఈ విషయములో ఆకర్షణీయమైన క్లాజు పై నిర్మించబడిన ఈ కేసు ఆమోదయోగ్యము కాదు.

54. రెండవదిగా, శాఖవారు ఆహార ధాన్యములు సరఫరా చేయకపోయినను , ఆహార ధాన్యములు సరఫరా చేయుట ఫిర్యాది భాధ్యత అని ఫిర్యాది తలంచుట సరియైనదికాదు . శాఖవారు ఫిర్యాదికి ఆహార ధాన్యములు సరఫరా చేసినప్పుడు మాత్రమే ఫిర్యాది అట్టి ఆహార ధాన్యములు పనివారికి

సరఫరా చేయబద్దుడై ఉండును అని సబ్ కోర్టు సరిగానే స్పష్టము చేసెను . ఎందుకనగా,సంధానము వలన నిబంధన పొందుపరచబడినను , తక్కిన షరతులు యధావిధిగానే ఉన్నవి . ఆహార ధాన్యములు సరఫరాకు సంబంధించిన క్లాజు (నిబంధన) ను పరిశీలిస్తే ఆహార ధాన్యములు అందుబాటులో ఉన్నప్పుడే వాటి సరఫరా చేయవలెనని తెలుస్తుంది . మరల, "ఒకవేళ ఇచ్చిన" అనే మాట స్పష్టముగా ఉన్నది. క్లాజులో వాడిన పదములు ద్వారా ఫిర్యాది పనివారికి ఆహార ధాన్యములు సరఫరాను ఎవరికి తెలియని విధముగా చేయరాదు.

55. న్యాయమైన జీతములను పనివారికి ఇచ్చుట ఫిర్యాది భాధ్యత అనియు , దానితో పాటు ఆహార ధాన్యములు పనివారికి అందించుట కూడా అతని భాధ్యత అని సబ్ కోర్టు తీర్మానించుట సరికాదు.ఇట్టి క్లాజును పరిశీలించినప్పుడు , ఆహార ధాన్యములు అందుబాటులో ఉండి , వాటిని ఫిర్యాదికి సరఫరా చేసినప్పుడు అట్టి ఆహార ధాన్యములను పనివారికి జీతముకు బదులుగా ఇయ్యవచ్చును.

56. కొన్ని అంశములు మిగిలి యున్నవి , ముందుగా సంధానము వలన క్లాజు (నిబంధన) మూలముగా నిర్దిష్ట పరిమాణము గల ఆహార ధాన్యములు సరఫరా చేయుటకు శాఖవారు అంగీకరించెను. దీనినే ప్రముఖముగా మా ముందుకు తెచ్చిరి. ఒడంబడిక సంఖ్య 11 ప్రకారము దాని పరిమాణము 17,500 క్వింటళ్ళు. ఫిర్యాది మిగిలిన రెండు ఒప్పందములలో వేర్వేరు పరిమాణములు కోరినట్లుగా చెప్పబడినది . దానినే ఆధారము చేసికొని మేము ఈ కేసును పరిశీలించినప్పుడు విషయమును ఈ విధముగా గమనించితిమి . ఫిర్యాది తన హక్కును సంధానము ద్వారా ఏర్పడిన క్లాజుతో అన్వయించి బియ్యము సరఫరా మరియు దాని పరిమాణమును తెలిపినప్పుడు ఆహార ధాన్యముల సరఫరాలో కొరత ఏర్పడితే , ఫిర్యాది నష్టపరిహారమునకు అర్హుడని అట్టి క్లాజులో ఎక్కడ తెలుపలేదు . ఈ క్లాజును (నిబంధన) సబ్ కోర్టు గాని , ఉన్నత న్యాయస్థానము గాని , పరిగణించలేయదు.కానీ, దీని గూర్చి ఆర్బిట్రేటరు పేర్కొనిన సంగతి ఆసక్తిదాయకముగా ఉన్నది.

''ఆహార ధాన్యములను డిపార్టుమెంటు సరఫరా చేయకపోయిననూ ,కాంట్రాక్టరు నష్టపరిహారము పొందుటకు అర్హుడు కాదు అని డిపార్టుమెంటు తరుపునవాదించిరి . ఈ వాదనతో నేను ఏకీభవించను . ఎందుకంటే ఒప్పందములోవాడిన మాటలు 'సరఫరా లో కొరత' ఆహార ధాన్యముల సరఫరాలో కొరత ఏర్పడితే , నష్టపరిహారము పొందుటకు కాంట్రాక్టరుకు అర్హత లేదని ఒప్పందములో చెప్పలేదు. బియ్యము గానీ, గోధుమలు గానీ, సరఫరాలో కొరత ఉంటే , బియ్యము మాత్రమే కావాలని లేక గోధుమలు మాత్రమే కావాలని పట్టుబడకుండా చేయాలనియు అట్టి ఆహార ధాన్యముల కొరత సరఫరాకు ఒప్పందములో నష్టపరిహారము పొందుటకు కాంట్రాక్టరు అర్హుడు కాదనియు కక్షిదారుల ఉద్దేశ్యము .కావున ఇట్టి క్లాజును తరువాతసంధానము చేసిరని కాంట్రాక్టరు

తరపు న్యాయవాది వాదించేను.కాంట్రాక్టరుతరపు న్యాయవాడితో నేను ఏకీభవించుచున్నాను . ఒప్పందములోచెప్పబడిన క్లాజు ఆచరణలో లేదు మరియు అది కాంట్రాక్టరునష్టపరిహారము కోరు హక్కుకు అవరోధముకాదు."

57. అయినను, ఒడంబడికలో గల నిబంధనను పరిశీలించినప్పుడు ఆహార ధాన్యముల సరఫరాలో కొరత జరిగినప్పుడు కాంట్రాక్టరు నష్టపరిహారము పొందే హక్కు కలదని గమనించితిమి . కానీ, ఫిర్యాది కేసు , సరఫరాలో కొరత గురించి కాదు కానీ , అసలు సరఫరా చేయకపోవుట గూర్చి అని గమనించవలెను. ఫిర్యాది తన లిఖిత పూర్వక వివరణలో పేరా సంఖ్య మూడులో ఈ క్రింది విధముగా పేర్కొనేను.

"వాల్యూమ్ – 3 పుట 71 మరియు 72 ఈ శీర్షికను చూపును. 72 వ పుటలో సంధానము' శీర్షిక తరువాత క్లాజు (నిబంధన) ఈ విధముగా నున్నది :

"......17,500 క్వింటాళ్ళ పరిమాణముతో సరిపోల్చినప్పుడు గోధుమలు లేక బియ్యము సరఫరాలో కొరత ఏర్పడినప్పుడు ఈ విషయమై నష్టపరిహారము పొందే హక్కు నాకు కలదు.

58. నష్టపరిహారముగా ఇవ్వదగు మొత్తమును గూర్చి ఆర్బిట్రేటరు చర్చించిన , అంశములు మేము పరిశీలించదగినవి . హక్కు సంఖ్య –III కి ఇచ్చిన వివరణ సంఖ్య –3 పై ఆర్బిట్రేటర్ ఆధారపడెను . దానిలో భాగంగా బహిరంగ బజారులో 1979 నుండి అక్టోబర్ 1982 వరకు అమలులో ఉన్న బియ్యము ధర గూర్చి చెప్పబడినది . బహిరంగ బజారులో చలామణిలో ఉన్న ధరల చొప్పున కాంట్రాక్టరు ఆహారధాన్యముల కొనుగోలు కొరకు పనివారికి చెల్లించేను . ఒప్పందములో పొందుపర్చిన షరతు ప్రకారము పనివారికి ఆహారధాన్యముల కొనుగోలు ధరను చెల్లించవలెను. ఆహారధాన్యముల సరఫరాను డిపార్టుమెంటు వారు చేయనందున అధిక ధరను కాంట్రాక్టరుకు చెల్లించి ఆహారధాన్యములు కొనుగోలు చేసెను. ఆ కాల వ్యవధిలో ఆహారధాన్యములకు కాంట్రాక్టరు చెల్లించిన అధిక ధర క్వింటాలు ఒక్కింటికి 162 రూపాయలు లేక 211 రూపాయలుగా ధరలో మార్పు జరిగినదని ఆర్బిట్రేటర్ తెలుసుకొనేను . ఆహారధాన్యములను సరఫరా చేయనందునకాంట్రాక్టరు సగటు ధర క్వింటాలు ఒక్కింటికి సుమారు 185 రూపాయలు చెల్లించేనని ఆర్బిట్రేటర్ గ్రహించేను . మరియు పనివారు చౌక ధరల దుకాణములో బియ్యమును కొనుగోలు చేయలేరు, ఎలా అనగా వారికి రేషన్ కార్డులు లేవు . ఈ విషయమును కూడా ఆర్బిట్రేటర్

పరిశీలించేను, ఆర్బిట్రేటర్ 23-07-1987 తేదీన ఇట్టి విషయమును లేఖ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు దృష్టికి తెచ్చేను. దానిలో 1000 నుండి 1200 మందిపనివారు ప్రతి విధమైన పనిని రోజు చేయుచున్నారనియు, ఆహారధ్యాన్యముల ధరలు బహిరంగ బజారులో రోజు రోజుకీ పెరుగుచున్న పనియు కాబట్టి ధరల పెంపుదల దృష్ట్యా అవార్డును ఇచ్చుచూ కాంట్రాక్టరు 185% గా వివరణచూపిననూ, దానిని 180% కు కుదించిన ,అవార్డు ఇచ్చెననియూ ,అట్టి అవార్డును జారీ చేయుటకు తానెంత మాత్రము సందేహించనని ఆర్బిట్రేటరు ఆ లేఖలో పేర్కొనెను . తదుపరి, ఆర్బిట్రేటర్ ఈ క్రింది విధముగా అవార్డు నిచ్చెను.

" ఒడంబడిక సంఖ్య-10ప్రకారము డిపార్టుమెంటువారు 13,200 క్వింటాళ్ళబియ్యమునుకాంట్రాక్టరుకుసరఫరాచేయుటకు అంగీకరించేను. ఒడంబడికసంఖ్య-11 ప్రకారము 17,500 క్వింటాళ్ళ బియ్యమును, ఒడంబడిక సంఖ్య-14ప్రకారము 20,000 క్వింటాళ్ళ బియ్యమును డిపార్టుమెంట్ వారు సరఫరాచేయవలెను. పట్టికరూపముగా ఇచ్చిన వివరణలో కాంట్రాక్టరు ఒప్పందముసంఖ్య -10 ప్రకారము 15,521 క్వింటాళ్ళ బియ్యము ధరలోను , ఒడంబడికసంఖ్య -11 ప్రకారము 20,804 క్వింటాళ్ళ బియ్యము ధరలోను , ఒడంబడికసంఖ్య-14 ప్రకారము 22,195 క్వింటాళ్ళ బియ్యము ధరలోను వచ్చినతేడా పైకమును చెల్లించవలెనని కాంట్రాక్టరు కోరెను .ఆ విధముగా 58,520 క్వింటాళ్ళ బియ్యమునకు అధిక ధర కోరెను . అయితేడిపార్టుమెంట్వారుమొత్తము 50,700 క్వింటాళ్ళ బియ్యమునే కాంట్రాక్టరుకు సరఫరాచేయుటకు ఒప్పుకోనిరి . 50,700 క్వింటాళ్ళను180 రూపాయలతోగుణించినప్పుడు అదనపు వ్యయము 91,26,0000-00రూపాయలనుకాంట్రాక్టరు ధరలోను తేడా రూపముగా ఖర్చుపెట్టెను. దాని వలనఒప్పందమ సంఖ్య 10/1978-79 ప్రకారము23,70,000-00 రూపాయలు, మరియు ఒప్పందము సంఖ్య 11/1978-79 ప్రకారము31,50,000-00 రూపాయలు మరియు ఒప్పందము సంఖ్య 14/1979-80 ప్రకారము 26,00,00-00 రూపాయలు నష్టపరిహారముగా పొందుటకుకాంట్రాక్టరు అర్హత కలిగియున్నాడు."

59. ఆర్బిట్రేటర్ ఎగ్జిబిట్ పి 1 నుండి పి 4 వరకు గల లేఖలను చూపించేను . ఆర్బిట్రేటర్ ఎగ్జిబిట్ బి3 నుండి బి 7 వరకు గల లేఖలను కూడా చూపించేను . దానిలో కాంట్రాక్టరు ఒడంబడికలో గల నిబంధన ప్రకారము పనివారికి ఆహారధాన్యములను సరఫరా చేయుట పనివారికి జీతములో భాగమని నిర్ణయించుట వలన కాంట్రాక్టరు తక్కువ ధరలకు టెండరు వేయుట వలన అతని అసలు ఉద్దేశ్యములు నెరవేరలేదనియు ఈ విధానములో అతడు ఎక్కువ ఖర్చు చేసినందున భాధ

పడుచున్నాడనియు ఆర్బిట్రేటర్ పేర్కొనెను . ఆర్బిట్రేటరు బియ్యము బదులు గోధుమలు ఇచ్చుటకు సంధానము జరిగినదని సూచించెను. తదుపరి ఆర్బిట్రేటర్ బియ్యము అందుబాటులో గలవని గమనించెను. ఆర్బిట్రేటర్ ఎగ్జిబిట్ 27 పై ఆధారపడెను.దానిలో 1000 నుండి 1200 వరకు పనివారు ప్రతి పనిలో ప్రతి దినము పని చేయుచున్నారని , స్థానిక బజారులో ఆహారధాన్యముల ధరలు రోజురోజుకూ పెరుగుచున్నవని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్కొనెను . ఆర్బిట్రేటర్ ఉత్తర ప్రత్యుత్తరములను పరిశీలించి , అపరిమిత పరిమాణము గల ఆహార ధాన్యములు అందుబాటులో గలవనియు, కానీ, ఆహారధాన్యములు కాంట్రాక్టరుకు సరఫరా చేయుటకు ఎటువంటి ఏర్పాట్లు చేయలేదని గ్రహించెను . చీఫ్ ఇంజనీర్ స్టేట్ సెక్రటరీకి వ్రాసిన లేఖలో గమనించిన సంగతిఏమిటంటే,కాంట్రాక్టరు ఆహారధాన్యముల సరఫరాకు సంబంధించి నిర్ణయించిన ధరలకు అనుగుణంగా కోట్చేసెను . మూడు ఒప్పందములకు కలిపి ధరలను , పైకమును వాటి విలువను రూపాయలలో లెక్క గట్టెను, ఒక వేళ ఆహారధాన్యములు అందుబాటులో ఉంటే సరఫరా చేయవలెనని ఒడంబడికలో ఏర్పాటు చేసినప్పటికీ , వాటి పంపకము జరగనందున ఆహారధాన్యములు సరఫరా చేయలేకపోయారని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఒప్పుకొనెను .కాంట్రాక్టరు యొక్క ఆశ నెరవేరలేదనియు గమనించెను. టెండరు వేసిన తేది అనగా 10-11-1978 నుండి వివిధ వస్తువుల ధరల స్వరూపము పెరిగినది . గోధుమల విషయమైతే 147% ఎక్కువ పెరిగినది . బియ్యము ధర 178% వరకు పెరిగినది. ఈ లేఖ ఎగ్జిబిట్ బి.7 30-11-1982 నాడు వ్రాయబడినది.

60. తేదీ 30-06-1979 నాడుఅప్పీలు దారుడు వ్రాసిన లేఖలో ఈ విధముగా నున్నది.

" నేను చాలా సార్లు ఆహారధాన్యములు సరఫరా చేయాలని కోరినను ఇంత వరకు సరఫరా చేయలేదు. ఆహారధాన్యములు సరఫరా కొరకు త్వరగా ఏర్పాట్లు చేయమని కోరితిని.ఈ సందర్భములోనేనీ విషయము చెప్పదలచితిని . నేను పనివారిని నియమించుచూ, ఆహారధాన్యములు వారికి విధిగా సరఫరా చేయబడునని అవి వారి జీతములో ఒక భాగమనియు , నేను స్థానిక బజారులో ఆహారధాన్యములు కొనుగోలు చేసి వారికి సరఫరా చేయుచున్నానని వారికి చెప్పితిని . అందువలన త్వరగా ఆహారధాన్యములు సరఫరా చేయుటకు సత్వర చర్య తీసుకొనవలెను . లేనిచో నేను ఎక్కువ ధనమును పెట్టుబడి పెట్టవలసి వచ్చును."

61. కావున అతను ఈ కేసులో ఆహారధాన్యములు స్థానిక బజారులో కొనుగోలు చేసి , సరఫరా చేసెనని ఈ కేసులో తెలిపెను . 27-08-1980 తారీఖు లేఖలో అంతర్గతముగా అతడు పనివారిని కుదుర్చుకొని వారి జీతములో భాగముగా బియ్యముగాని , గోధుమలు గాని సరఫరా

చేయబడునని వారితో చెప్పెను .ఆహారధాన్యములు సరఫరా చేయలేదని ఫిర్యాదు చేసెను .మరియు ఒప్పందములోని షరతుల మేరకు అతడు పనివారికి బజారులోని మిక్కిలి చౌక ధర బియ్యమునకు నాణ్యమైన బియ్యము ధర చెల్లించేను . రెండవ లేఖ ప్రకారము అతడు పనివారికి బియ్యము ధరను చెల్లించుచున్నట్లు చెప్పుచూ, తన కేసుకు ఆహారధాన్యములు సరఫరా చేసినట్లు చెప్పెను.

62. తరువాత తేది. 16-07-1981 లేఖలో ఆహారధాన్యములు సరఫరా లేనందున అతడు అదనపు ద్రవ్యము కొరకు ప్రయత్నించాలని చెప్పెను ఆహారధాన్యములు అందుబాటులో ఉన్న నిర్దిష్ట ధర క్వింటాలు ఒక్కింటికి 115 రూపాయలకు సరఫరాను చేయకపోవుట వలన ఆర్థిక వ్యయమును చేయవలసివచ్చేనని అతడు అదే ఫిర్యాదునుమరల చివరి లేఖతేది. 07-10-1982లో తెలియజేసెను.

63. ఆహారధాన్యములు వాస్తవానికి డిపార్టుమెంటు వారికి అందుబాటులో గలవనియు , డిపార్టుమెంటు వారు పరిపాలనా విభాగమువారి వద్ద గల ఆహార ధాన్యములనుతీసుకొనుటకు ప్రయత్నించుచున్నారనుటకు సాక్ష్యముగా ఆర్బిట్రేటరుకు సమర్పించిన ఉత్తర ప్రత్యుత్తరములు వాటిని నిర్ధారించలేదన్న సబ్ కోర్టు యొక్క సరియైన అభిప్రాయమును మేము బలపరుచుచున్నాము . ఫిర్యాదీల హక్కును బలపరుచు పత్రములు ఆర్బిట్రేటర్ ముందు దాఖలు చేసినంత కాలము కోర్టు వారు అధికరణము 30 మరియు 32 ప్రకారము అర్జీని విచారించెదరు గాని ,పత్రములను పున : పరిశీలన చేసి , నిజ నిర్ధారణ చేయుటలో ఆర్బిట్రేటర్ తప్పు చేసేనని తుది తీర్పు జారీ చేయరు . అదే విధముగా సరియైన పత్రములు లేనిచో , నిరాధార కేసుగా కొట్టి వేసెదరు . వాస్తవానికి పొందుపర్చిన కాంట్రాక్టులో విధివిధానము ప్రకారము ఫిర్యాది జమా –ఖర్చులు తెలుపు పద్దు పుస్తకమును నిర్వహించవలెను. అందువలన ఫిర్యాదికి డిపార్ట్ మెంటు నుండి ఆహార ధాన్యములు సరఫరా జరిగిన సంగతి, వాటిని పంచి పెట్టిన సంగతి విశదమగును . కానీ, ఫిర్యాది నష్టపరిహారము చెల్లించాలని అది కూడా భారీ మొత్తమును చెల్లించాలని కోరెను. అసలు ఎంత పరిమాణమును కొనుగోలు చేసెను, ఎంత పరిమాణమును పనివారికి సరఫరా చేసెను ఎంత హక్కుగా కోరుచున్నాడు అనునవి లిఖిత పూర్వక రుజువుతో తప్పక నిరూపించబడును . అప్పీలుదారుడు ఒడంబడికను సంధానము చెసెనని చెప్పినదంతా నిజమేనని సంధానము చేసెనని తలచినా , అప్పీలుదారుడు పనివారికి ఆహార ధాన్యముల ధరలను పనివారికి ఇచ్చెననుటకు అతను నోటితో చెప్పిన వివరణ తప్ప నిజమైన రుజువులు లేవు . అప్పీలుదారుడు అధిక ధరలకు బియ్యము కొన్నందున దాని వెలను చెల్లించాలని కోరుచున్నాడు కానీ, ఒడంబడిక కాల వ్యవధిని మీరిన తర్వాత అట్టి హక్కును కోరుచున్నందున క్లాజు

59 యొక్క కోపమునకు గురికాబడును. కాబట్టి, ఆర్బిట్రేటరు అప్పీలుదారుని హక్కును గూర్చి ఇచ్చిన అవార్డు చెల్లదని మేము అభిప్రాయ పడుచున్నాము.

## హక్కు నెం – IV

64. విషయానికి వస్తే, సిమెంట్ సరఫరాలో గల కొరత గూర్చి హక్కు నెం .4 తెలియజేస్తుంది. మొట్ట మొదటిగా దానిని క్లాజు 59 నిరోధించునేమో అనియు ఉన్నత న్యాయస్థానము పరిశీలనను ఎత్తి చూపునేమో అనియు గమనించవలెను . ముందు తెలిపిన హక్కులో వలె హక్కు నెం . 3లో కూడా బాధ్యత యొక్క వైఖరి ఒకటే .క్లాజు 59 ప్రభావము నుండి ఏలాగు ఈ విషయము బయటపడునో అని అప్పీలుదారుని తరపున ఎటువంటి వివరములు చెప్పలేదని ఉన్నత న్యాయస్థానము వారి అభిప్రాయము. కాంట్రాక్టరు ఎటువంటి హక్కును కావాలను కున్నాడో అని మేము తెలిపికొనవలెను.

65. టూకీగా ఈ హక్కును క్రింది విధముగా చెప్పవచ్చును . నిర్ణయించిన ధరలకు డిపార్ట్ మెంటు సరఫరా చేయవలసిన వాటిలో సిమెంటు కూడా కలదు . దీని ఆకర్షణను గమనించి , అప్పీలుదారుడు ఆ ప్రకారముగా అంచనా ధర కన్నా 10 నుండి 12% శాతము తక్కువ ధరను చూపెను. మెట్రిక్ టన్ను ఒక్కంటిక్ ఇచ్చే ధర 416 రూపాయల చొప్పున సిమెంటును సరఫరా చేయవలెను. మొదటి నుండి కూడా సరఫరాలో కొరత ఉండనే ఉంది . కాబట్టి అప్పీలు దారునికి వేరే చోటు నుండి సిమెంటు తేవలసిన పరిస్థితి ఉంది . వేరే చోటు నుండి భారీ రాశులలో సిమెంటును తెచ్చిరి . ఈ విషయము డిపార్టుమెంటుకు తెలిపిన పిదప , వారు దాని విషయమైన నష్టమును పుడ్చెదమని ప్రత్యేకముగా తెలిపిరి . డిపార్టుమెంటుకు సిమెంటును ఉచితముగా ఇవ్వాలనే ఉద్ధేశ్యము అప్పీలు దారునికి లేదు . కాంట్రాక్టరు ఎంత రాశి సిమెంటును ప్రాజెక్టు పనికి వాడేనో దానిని తూచి కొలతల పుస్తకములో లిఖించి , యుఎస్ఆర్ రశీదు నిచ్చిరి ( ముద్రలేని రశీదు ) డిపార్టుమెంటువారు సరఫరా చేసిన సిమెంటు గూర్చి డిపార్టుమెంటు వారు నిర్వహించు సిమెంటు సరఫరా పుస్తకములో చక్కగా లిఖించిరి . యుఎస్ఆర్ పత్రములు మరియు తక్కిన లిఖిత పూర్వక రుజువులు డిపార్టుమెంటువారు చూపుట వలన అసలు రాశి ఎంతైనది చూడవలసిన అవసరము లేకుండా డిపార్టుమెంటువారికి రావలసిన చెల్లింపుల పైకము ముట్టినది . అప్పీలుదారుడు పనిలో వాడిన సిమెంటు పరిమాణమును ఒక పట్టి వివరణను చేర్చి చూపెను . డిపార్టుమెంటువారు సరఫరా చేసిన సిమెంటు పరిమాణము మరియు మిగిలిన పరిమాణము ఆధారముగా ఈ హక్కు ఏర్పడెను.

66. పేర్కొన్నట్టి హక్కు గూర్చి అంతర్గతముగా ఆర్బిట్రేటరు పరిశీలన ఈ క్రింది విధముగా నున్నది. ఇంజనీరు తేది. 17-08-1980 నాడు తన లేఖలో సరఫరాలో కొరత ఏర్పడినదని కావున అతడు తక్కిన చోట్ల నుండి సిమెంటు తీసుకొని వచ్చుచున్నాడనియు సిమెంటు యొక్క అధిక

పరిమాణమును తిరిగి పంపుటకు చర్య తీసికొనవలెనని తెలిపెను . డిపార్టుమెంటువారు దాఖలు చేసిన ప్రతిస్పందన అప్పీలుదారుడు చేసిన పని యొక్క రాశి గూర్చి విభేదించలేదు . మరియు తక్కిన చోట్ల నుంచి తెచ్చిన సిమెంటు పరిమాణముతో పని జరిగించెనను విషయములోనూ విభేదించ లేదు ఆర్బిట్రేటరు తన పరిశీలనలో ముందంజ వేసి అసలు సరఫరాలో ఎంత పరిమాణము సిమెంటు కొరత పడినది తెలియాలంటే కొలత వేసి చూడాలని గమనించెను . హక్కు విషయములో ఇచ్చిన వివరములతో పాటుగా జత చేసిన వివరములను కూడా ప్రతి ప్రమాణ పత్రములో విభేదించలేదు . సిమెంటు సరఫరా పుస్తకము మరియు యుఎస్ఆర్ (ముద్రవేయని రశీదులు ) కావాలని అప్పీలు దారుడు కోరిననూ, వాటిని దాఖలు చేయలేదు . వ్యతిరేఖ ఊహాజనితముగా నున్నది . మరియు రశీదు ప్రకారము వాడిన సిమెంటు పరిమాణముకైన పైకము చెల్లించబడినదినియు కానీ అట్లు చెప్పబడిన సిమెంటు పరిమాణము సరఫరా చేయ లేదనియు మరియు చివరి రశీదు ప్రకారము ఎక్కువ పరిమాణమును సరఫరా చేసినట్లును అందువలన కొంత వరకు చెల్లింపును పొందినట్లుగా తెలిసినదని ఆర్బిట్రేటరు గమనించెను . డిపార్టుమెంటువారు వ్రాసిన లేఖలు కూడా అప్పీలు దారుని కేసును బలపర్చుచున్నవి. ప్రతి ప్రమాణ పత్రములో అప్పీలు దారుడు రశీదులు దాఖలు చేయలేదని తెలిపిన అభ్యంతరము గూర్చి చెప్పుచూ అట్టి అభ్యంతరము అప్రస్తుతమని ఆర్బిట్రేటరు త్రోసివేసెను . ఏలననగా, కొంత పరిమాణము సిమెంటును మాత్రము ఒడంబడిక నెం .14 ప్రకారము తీసికొనినా, అప్పీలు దారుడు తక్కిన చోట్ల నుండి మిగిలిన సిమెంటును పని పూర్తి చేయుటకు తెచ్చున్నాడని రుజువైనదని ఆర్బిట్రేటరు పరిశీలనలో పేర్కొనెను . అతడు కాంట్రాక్టు చట్టములోని విభాగము 70 పై ఆధార పడెను . ప్రభుత్వ న్యాయవాది తన ప్రతి ప్రమాణ పత్రములో డిపార్టుమెంట్ వారు సరఫరా చేయుచున్న సిమెంటు పరిమాణము నుండి అప్పీలుదారుడు సిమెంటును దాచి వేయుచున్నాడని వాదించిననూ, ఇంజనీర్లు అట్టి వాటిని అనుమతించరని గమనించి , అట్టి వాదన నిరాధారమని ఆర్బిట్రేటరు అభిప్రాయపడెను . సరఫరా చేయకపోయినా , సరఫరాలో జాప్యము జరిగిన అప్పీలుదారుని నష్టపరిహారము హక్కును ఒడంబడికలోని క్లాజు 10 నిరోధించును. ఆర్బిట్రేటరు ఈలాగ అభిప్రాయ పడెను . అప్పీలుదారుడు తాను కట్టడమునకు తెచ్చి ఉపయోగించిన సిమెంటును మాత్రమే తిరిగి ఇవ్వమని కోరుచున్నాడనియు , డిపార్టుమెంటు వారు తిరిగి ఇస్తామని అభయమిచ్చినందుననే అప్పీలుదారుడు అడుగుచున్నాడని తెలిపెను . మొత్తము మీద 3790 మెట్రిక్ టన్నుల సిమెంటును అప్పీలుదారుడు తెచ్చెనని గమనించెను . బజారు ధరను ఇవ్వాలని కోరిన అప్పీలుదారుని కోరిక కాదని, డిపార్టుమెంటు వారు ఒక టన్నుకు నిర్ణయించిన 416 రూపాయల ధర చొప్పున మూడు వేరు వేరు ఒడంబడికలకు గానూ , మూడు వేర్వేరు మొత్తములను ఆర్బిట్రేటరు అవార్డులుగా జారీ చేసెను.

67. జాప్యము జరిగినందున అప్పీలుదారుడు నష్టపరిహారము కోరుట లేదు . కాబట్టి క్లాజు 59 ఈ హక్కుకు అవరోధము కాదని మేము తలంచుచున్నాము . అదియును గాక , ఒడంబడికకు వ్యతిరేకముగా, సరఫరా చేయవలసిన సిమెంటును సరఫరా చేయనందున అప్పీలుదారుడు తన జేబు

నుండి ఖర్చు పెట్టి సిమెంటు తెచ్చెను . అతడు అధికముగా ఉపయోగించిన సిమెంటును మాత్రమే కోరుచున్నాడు. అతి ప్రాముఖ్యంగా గమనించాల్సిన విషయము ఏమిటంటే , అసలు ఒప్పందము ప్రకారము నిర్ణయించిన ధరకే అవార్డు మొత్తమును జారీ చేసిరి . కానీ, అధిక ధరల ప్రకారము అవార్డును ఇవ్వలేదు.

68. ఏది ఏమైననూ , సబ్ కోర్టు అవార్డును కొట్టి వేసెను . సబ్ కోర్టు ఈ క్రింది విధముగా పరిశీలించెను :

సిమెంటు స్వాధీనములో ఉండేడి ఒక సరుకు కాబట్టి దానిని బయటి నుండి కొనుటకు సరియైన అనుమతి కావలెను . నిజముగా సిమెంటును కొనుగోలు చేసేననుటకు ఎలాంటి పత్రమును దాఖలు చేయలేదని తెలియుచున్నది . ఎక్కడి నుండి కొనుగోలు చేసేనో చెప్పలేదు . అప్పీలుదారుడు బయటి నుండి సిమెంటు కొనుటకు డిపార్టుమెంటు వారిచ్చిన ఎలాంటి అనుమతి పత్రమును చూపలేదు. ఒకవేళ కొనుగోలు చేసిననూ , సరుకును కొలతలు తనిఖీ చేయవలెను . కానీ అట్టి కొలతలు తనిఖీ చేయబడలేదు . అప్పీలుదారుడు దాఖలు చేసిన పట్టిక వివరణలో మాత్రమే సిద్ధాంత పరంగా కావలసిన సిమెంటు పరిమాణము తెలుపబడినది . అతడు ఒడంబడికలో పొందుపరిచిన నియమములు ఈ సందర్భములో ఉట ంకించెను. మేము ఆ విషయములు ఈ విధముగా తెలియ జేసేదము. అధికారుల లేఖలలో అప్పీలుదారుడు బయటి నుంచి సిమెంటు తెచ్చి ఉపయోగించెనన్న విషయమే ప్రస్తావించలేదు . అప్పీలుదారుడు వ్రాసిన లేఖలలో కూడా సిమెంటు సరఫరాలో కొరత గూర్చి మాత్రమే ఫిర్యాదు చేసెను . అతడు బయటి నుంచి సిమెంటు తెచ్చి వాడిన విషయమును ప్రస్తావించలేదు. అతి ముఖ్యముగా , ఒడంబడికలో విధించిన నియమములో తెల్పిన విధముగా సిద్ధాంత పరమైన పరిమాణము యొక్క ధరను ప్రభుత్వము వారు తిరిగి స్వాధీన పర్చుకొనుటకు అధికారము కలదు . అట్టి పరిమాణము ఉపయోగించబడనిదై , సిద్ధాంత పరమైన సొమ్ముతో పోల్చినపుడు తక్కువ సొమ్మును ఉపయోగించినప్పుడు అట్టి సొమ్ము మాత్రమే డిపార్టుమెంటు వారికి చెందును.

69. ఆర్బిట్రేటరు చూపించని ఒడంబడికలో గల నియమములను మేము తప్పక చూపించవలెను. అంతర్గతముగా డిపార్టుమెంటు వారు సిమెంటును నిర్ణీత ధరకు సరఫరా చేయాలనియు అట్టి సిమెంటు ధరను కాంట్రాక్టరు యొక్క బిల్లు నుండి నిర్ణీత ధరను రాబట్టవలెనని ఒడంబడికలో పొందుపర్చిరి , ఒడంబడికలో సిద్ధా ంతపరమైన ఆవశ్యకత కల్గిన ముఖ్య వస్తువులు సిమెంటుతో కలుపుకొని స్వాధీనము చేయుట ప్రారంభించ వలేను . స్వాధీన ధర మెట్రిక్ టన్ను ఒక్కంటికి 416 రూపాయలుగా చూపబడినది. అరుదుగా దొరుకు సిమెంటు లాంటి సరుకుల గూర్చి సబ్ కోర్టు ఆలోచించి పొందు పర్చిన నియమములు ఈ క్రింది విధముగా నున్నవి:

“పైన చూపిన సిద్ధాంత పరమగు అవసరములకు కాంట్రాక్టరు అరుదైన అరుదైన సరుకులైన సిమెంటు మరియు ఉక్కును ఉపయోగించ బద్ధుడై ఉన్నాడు.

ముఖ్యమైన సరుకులు ఉక్కు , సిమెంటు మొదలగు వాటి అవసరమైన వివరణల పట్టికను చేర్చిరి.దాని ప్రకారము ప్రభుత్వము కాంట్రాక్టరు నుండి రావలసిన వాటినిరాబట్టును . ఒక వపధకము ప్రకారము సరుకులు కొంచెముగా ఉపయోగించినా ఎక్కువ పరిమాణము గల తతిమ్మ సరుకులు చెక్క చెదరని స్థితిలో ప్రభుత్వము వారికి అప్పగించవలెను.మరియు దానికి కాంట్రాక్టరుకు ఎట్టి సొమ్మును చెల్లించరు. ఒక వేళ ఆ లాగున డిపార్టుమెంటుకు సరుకు సరఫరా తిరిగి అప్పజెప్పక పోయినచో ఆ సమయములో గల బజారు ధర ప్రకారము లేక ఇచ్చిన ధరలో ఏది ఎక్కువైతే ఆ ధర ప్రకారము, నిలువ చేసినందుకు ఛార్జీలు మరియు అమ్మకము పన్ను అవసరమైతే డిపార్టుమెంటుకు చెల్లించవలెను.
జత చేయబడిన దానిలో సిద్ధాంతపరమైన అవసరములకు మించి సరుకులు తెస్తే, అట్టి ఎక్కువ పరిమాణము వాటి యధాస్థితిలో డిపార్టుమెంటుకు అప్పగించవలెను. ఒక వేళ అలా , డిపార్టుమెంటుకు అప్పగించనిచో , ఇచ్చిన ధర చొప్పునను మరియు 100% సర్ ఛార్జీలు లేక బజారు ధర ఏదిఎక్కువైతే దానిని , నిల్వ ఖర్చులు మరియు అమ్మకము ధర పన్నులు చెల్లించవలెను.

ఒక వేళ సరుకులు తక్కువ తెచ్చినా లేక తక్కువ పరిమాణములో వాడినా (అనుకొన్న ప్రకారమే తెచ్చినా) (1) తక్కువ తెచ్చినందున వచ్చిన మిగులు/తక్కువ వాడకము వలన మిగులును ప్రభుత్వమునకు ఇచ్చి వేయవలెను. కాంట్రాక్టరు వద్ద నుండి దాని విలువను ఇచ్చిన రేటు ప్రకారము ప్రభుత్వము రాబట్టవలెను. అనుకొన్న దాని ప్రకారమే సరుకులు తెచ్చిననూ , తక్కువ సరుకు వాడినపుడు పైన పేర్కొన్న దీనిని అదనముగా రాబట్టవలెను. నిబంధనలు ప్రకారము సరుకుల విలువను తిరిగి డిపార్టుమెంటు రాబట్టవలెను.
సుమారుగా అవసరమైన పేలుడు పదార్థములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిర్ణయించును. ఒక వేళ వాటిని ఎక్కువగా తెచ్చినచో , చెక్కు చెదరని స్థితిలో ఎక్కువ పరిమాణము గల సరుకును డిపార్టుమెంటుకు పంపించవలెను. ఒక వేళ ఆ విధముగా డిపార్టుమెంటుకు తిరిగి పంపనిచో వాటి విలువను, ఇచ్చిన ధర మరియు వాటిపై 100% సర్ చార్జీని కాంట్రాక్టరు బిల్లు నుండి డిపార్టుమెంటు రాబట్టు కొనును.

కాంట్రాక్టరు ప్రత్యేకమైన చిట్టా పుస్తకము ప్రతి అంశమునకు నిర్వహించవలెను. అట్టివి డిపార్టుమెంటు వారు సరఫరా చేసిన సరుకులు కావచ్చును. లేక కావలసిన సరుకులు కాంట్రాక్టరు సంపాదించి తెచ్చినవి కావచ్చును. మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లేక అతనిచే నియమించబడిన అతని క్రింది ఉద్యోగి అటువంటి రిజిష్టర్లు ఎప్పుడైనను పరిశీలించుటకు అనుమతి నీయవలెను. మరియు అందుబాటులోనున్న సరుకుల గూర్చి కూడా లిఖించవలెను.

(ఎంఫాసిస్ ఇవ్వబడినది)

70. ఒడంబడికలో ఏమేమి నిబంధనలు గలవో చూచేదము. సబ్ కోర్టు ఈ హక్కు గూర్చిన అవార్డును కొట్టి వేసిన కారణముచే మేము దీనిని పరిశీలించుచున్నాము. సబ్ కోర్టు తీర్పులపై ఫిర్యాది దారుదు రివిజన్ పిటిషన్లు దాఖలు చేసెను. ముఖ్యముగా క్లాజు యొక్క అడ్డంకి పైననే ఆధారపడి ఉన్నత న్యాయస్థానము ముందుకు వెళ్ళేను. ఉన్నత న్యాయస్థానము , విషయమును చూడవలసిన విధముగా చూడలేదు. క్లాజు 59 ఈ హక్కును నిరోధించదని మేము తెలిసికొన్న తర్వాత మేము ఈ కేసును పున: పరిశీలన కొరకు ఉన్నత న్యాయస్థానముకు త్రిప్పి పంపేవాళ్ళము. కానీ , చాలా కాలము సాగినందున మేమే ఈ కేసును పరిశీలించితిమి.

71. ఒడంబడికలో నున్న నిబంధనలు మేము పరిశీలిస్తే , ఈ క్రింద చూపిన గత్యంతరము లేని ఫలితము నిచ్చును. సిమెంటు ఒక అరుదుగా దొరుకు సరుకు కాబట్టి డిపార్టుమెంటు వారు సరఫరా చేయాలి. అప్పీలుదారుడు వివిధ అంశములు పేర్కొనుచూ ఒక పుస్తకమును నిర్వహించాలి. దానిలో డిపార్టుమెంటు సరఫరా చేసిన సిమెంటు గూర్చి వ్రాయవలెను. సిమెంటు యొక్క కొనుగోలు ధర మెట్రిక్ టన్ను 416 రూపాయలు. అట్టి ధరకు సిమెంటు రేటును గుణించి బిల్లు నుండి ఆ సొమ్ము రాబట్టవలెను. ఆ విధముగా పని విలువ 100 రూపాయలు ఉండి సిమెంటు విలువ 5 రూపాయలున్నచో, అప్పీలుదారుడు 95 రూపాయలు మాత్రమే పొందగలడు.

72. తరువాత ప్రశ్న మేము పేర్కొనిన నిబంధనల అమలు గూర్చి ఉండును. సిద్ధాంతపరమైన అవసరములలో సిమెంటు వాడకము కలదని మేము ముందుగానే గమనించితిమి. సిద్ధాంత పరమైన అవసరములకు డిపార్టుమెంటు విధించుట అసహజము కాదు. సిద్ధాంత పరమైన అవసరమునకు మాత్రమే ఉపయోగిం చబడినదని హామీ ఇచ్చుటకు ఆవిధముగా చేయుట డిపార్టుమెంటు యొక్క విధి. దాని మూలముగా నిర్మాణము జరుగును. మరియు అవసరాన్ని మించి వాడకము జరగకుండా అరుదైన సరుకును వృధా చేయకుండ కాపాడవచ్చును. దీనిలో మూడు పరిస్థితులు చేర్చబడినవి. మొదటి పరిస్థితిలో పథకము ప్రకారము సరుకును తెచ్చినా తక్కువగా ఉపయోగించినట్లయితే ఎక్కువగా నున్న సరుకును చెక్కు చెదరని స్థితిలో డిపార్టుమెంటు వారికి తిరిగి ఇచ్చివేయవలెను.

దానికి కాంట్రాక్టరుకు ఎలాంటి చెల్లింపు చేయరు. ఒక వేళ తక్కువగా సరుకును ఉపయోగించినా మిగిలిన సరుకును డిపార్టుమెంటు వారికి తిరిగి ఇవ్వకపోతే దాని విలువను బజారు ధర ప్రకారము లేక కొన్న ధర ప్రకారము రెండింటిలో డిపార్టుమెంటుకు ఏవి ఎక్కువ ధర అయితే దాని ప్రకారము చెల్లించాలి. మరియు దానిపై తరుగును తీసివేసెదరు. అమ్మకపు పన్ను అదనముగా చెల్లించవలెను. ఉదాహరణగా తీసుకుంటే, అవసరమైన ప్రత్యేక వివరణలు ప్రకారము 10 మెట్రిక్ టన్నుల సిమెంటు కావలసిన వస్తే , 10 మెట్రిక్ టన్నులు తీసుకుంటే అతను 8 మెట్రిక్ టన్నులు మాత్రమే వాడినచో వాడకుండా మిగిలిన 2 మెట్రిక్ టన్నుల సిమెంటును తిరిగి ఇచ్చివేయవలెను.

73. రెండవ పరిస్థితి సిద్ధాంతపరమైన అవసరములను మించి సరుకులు తెచ్చినచో అట్టి సరుకులను చెక్కు చెదరని స్థితిలో డిపార్టుమెంటు తిరిగి ఇచ్చి వేయవలెను. లేని పక్షములో ఇచ్చిన ధర ప్రకారము అదనముగా 100% సర్ చార్జి లేక బజారు ధర ప్రకారము రెండింటిలో ఎక్కువ ధరను , మరియు నిల్వ చేసిన దానికి ఖర్చులు మరియు పన్నులు డిపార్టుమెంటుకు చెల్లించవలెను.

74. మూడవ పరిస్థితి సరుకులు తక్కువగా తెచ్చినా , తక్కువ పరిమాణమును ఉపయోగించినా, అలాంటి పరిస్థితిలో , నిబంధనలో ప్రత్యేకించి ఈ విధముగా పొందుపర్చిరి , తక్కువ సరుకులు తెచ్చినందున మిగిలిన సొమ్ము మిగిలిన సరుకు ప్రభుత్వముకు అప్పచెప్పవలెను. దాని విలువను కొన్న ధర ప్రకారము కాంట్రాక్టరు నుండి ప్రభుత్వము రాబట్టవలెను. ఆ విధముగా,ఉదాహరణకు ప్రత్యేకముగా ఇచ్చిన వివరణ 10 మెట్రిక్ టన్నులు వాస్తవానికి అవసరమైతే పరిమాణము తీసికొనవచ్చును. కానీ , కాంట్రాక్టరు 8 మెట్రిక్ టన్నులు మాత్రమే తీసికొనెను. అయితే , అతను 10 మెట్రిక్ టన్నులు తప్పక ఉపయోగించవలెను. తక్కువ వాడకము వలన మిగిలిన దానిని ప్రభుత్వము వారికి అప్పచెప్పవలెను. దాని విలువను ఇచ్చిన ధర ప్రకారము కాంట్రాక్టరు నుండి రాబట్టవలెను అనగా , 10 మెట్రిక్ టన్నులు బదులు ఒకవేళ 8 మెట్రిక్ టన్నులు తీసుకొనినప్పటకి మొత్తము 10 టన్నుల ధరను డిపార్టుమెంటు వారు కాంట్రాక్టరు బిల్లు నుండి రాబట్ట కొనవచ్చును. 8 టన్నులు మాత్రమే తీసికొనిననూ , డిపార్టుమెంటు సరుకును 10 టన్నుల ధరను రాబట్టేదరు. తక్కువగా వాడినపుడు మిగిలిన సరుకును తిరిగి ఇచ్చివేయుదురు. వాడకము జరిగిన సరుకు ధరతో పాటు పైన పేర్కొన్న రీతిగా తిరిగి ఇచ్చిన , వాడని సరుకుకు కూడా ధరను కట్టి డిపార్టుమెంటు వారు కాంట్రాక్టరు వద్ద నుండి రాబట్టేదరు. మరియు ఒడంబడికలో ఈ విధముగా పొందుపరచిరి. ఒక వేళ సరుకును కాంట్రాక్టరు తెచ్చినప్పుడు , అతను ప్రత్యేకముగా ఒక పుస్తకమును నిర్వహించవలెను. దానిలో అవసరార్ధము తేబడిన ప్రతి అంశము గూర్చి లిఖించవలెను.

75. ఒక వేళ అప్పీలుదారుడు నిజముగా బయటి నుంచి సిమెంటు తెస్తే , ఒడంబడిక ప్రకారము అప్పీలుదారుడు వేరుగా ఒక పుస్తకమును నిర్వహించవలెను. మరియు ఒడంబడిక ప్రకారము కాంట్రాక్టరు పెట్టుకొనిన బిల్లు నుండి కాంట్రాక్టరుకు సరఫరా చేయబడిన సిమెంటు ధరను రాబట్టవలెను. మేము ఇంతకు ముందే పైన చెప్పిన విధముగా అది సిద్ధాంతపరమైన అవసరమును అనుసరించి అట్లు రాబట్టుదురు. అప్పీలుదారునకు సిమెంటు సరఫరా చేయకనే వాస్తవానికి ఎక్కువ మొత్తమును రాబట్టుట వలన అప్పీలుదారుడు సిమెంటు సరఫరాలో కొరత ఉన్నదని కాబట్టి తన హక్కును నిర్ధారించుకొని , ఆ పైకమును తిగిరి పొందువచ్చునని అనుకొనరాదు. ఎందుక ంటే ఇతర సరుకుతో కూడా కలిపి తన హక్కును నిర్ధారించు కొనవలెను.

76. కానీ , రెండు పరిస్థితులు జరగవచ్చును. డిపార్టుమెంటు వారికి సిమెంటు ఒక వేళ అందుబాటులో ఉన్నప్పటికి , కాంట్రాక్టరు సిద్ధాంత పరమైన అవసరము కొరకు ప్రత్యేకించి చెప్పిన పరిమాణము కంటే తక్కువ పరిమాణమును తీసికొనెను. అట్టి పరిస్థితులలో మనము గమనించిన క్లాజులు నిస్సందేహముగా అమలులో ఉండును. సిమెంటు అందుబాటులో లేనిచో , ఏమిటి , ఎలాగ , అనే పరిస్థితి ఉత్పన్నమగును. పర్యవసానముగా కాంట్రాక్టరుకు సిమెంటు సరఫరా జరగదు. అతడు సిమెంటు తెచ్చుకొనే పరిస్థితిలో ఉండడు. అటువంటి సందర్భములో కూడా , అవసరమైన పరిమాణము కంటే కాంట్రాక్టరు తక్కువ సిమెంటును తీసుకొనిన కేసుగా దీనిని చూడవచ్చునా ? ఒక వేళ అలా జరగవచ్చును. కానీ వాటిని అమలు చేయుటలో వేరు వేరు పద్ధతులుండును.

77. ఈ సందర్భములో ఉత్తర ప్రత్యుత్తరములను వెలుగులోనికి తెచ్చుటకు మేము ప్రయత్నించాలి. 30-06-1979వ తేదిన అప్పీలుదారుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వ్రాసిన లేఖలో సిమెంటు సరఫరాలో కొరత ఉన్నదని తెలుపలేదు. తరువాత లేఖ 26-07-1980 వ తేదిన వ్రాసినది. ఈ లేఖలో మూడు ఒడంబడికల గూర్చి తెలుపబడినది. వేరే చోటు నుండి సిమెంటును కొనుగోలు చేసినట్లుగా ఈ లేఖలో పేర్కొనుట వాస్తవము , అతడు సిమెంటును తిరిగి పంపాలని దాని మూలముగా ఎక్కువగా పరిమాణము గల సిమెంటుకు చేసిన ఖర్చు తిరిగి వచ్చునని కోరుచున్నాడు. పరిమాణము గూర్చి గాని, మిగిలిన వనరుల గూర్చి గాని ఎక్కడా ఈ లేఖలో ప్రస్తావించలేదు.

78. తరువాత లేఖ తేది. 16-07-1981న వ్రాసినది. ఇది ఒడంబడిక నెం.10/10-78 ఈ లేఖలో సిమెంటు గూర్చి ఎలాంటి ఫిర్యాదు లేదు. చివరి లేఖ తేదీ. 07-10-1982 నాడు వ్రాసినది. అది అప్పీలుదారునికి సూపరింటెండింగు ఇంజనీరు వ్రాసిన లేఖ. దానిలో ఒడంబడిక నెం. 11/78-79. గూర్చి ప్రస్తావన కలదు. లేఖ సారాంశమేమనగా నిస్సందేహముగా మిగిలిన కాంట్రాక్టులను ప్రస్తావించెను. నిజానికి , అతడు ఆ లేఖలో అనేక ఫిర్యాదులను చేసెను. చివరిగా సరఫరాను పెంచమని చెప్పెను. ఆ లేఖలో అతడు సిమెంటు సరఫరాలో కొరత మరియు సిమెంటు

సరఫరాలో అంతరాయము ఏర్పడుట వలన, చక్కగా పురోగమించుచున్న తన పనికి 1979, 1980, మరియు 1981 సంవత్సరములో అంతరాయము వలన తన పనిలో అతడు విపరీతముగా నష్టపోయెనని చెప్పెను. డిపార్టుమెంటు , అధికారుల యొక్క ఉత్తర ప్రత్యుత్తరముల పరిశీలన ఈ సందర్భములో అప్రస్తుతము కాదు. తేది. 13-11-1982 లేఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సూపరిటెండింగు ఇంజనీరు వారికి అంతర్గతముగా ఈ క్రింది విధముగా తెలియజేసిరి.

" వాస్తవానికి ప్రాజెక్టు కొరకు సిమెంటును సంపాదించి తెచ్చుట కష్టమైనపని. పంపకము చేయుటకు అందుబాటులో ఎంత సిమెంటు ఉన్నదో జత చేయబడిన పట్టిక తెలియజేయును. శ్రీ .కె. మారప్పన్ గారి పని నిమిత్తము ఈ ప్రాజెక్టు కొరకే మొత్తము సిమెంటును ఉపయోగించిరి. చాలాకష్టపడి, అతిగా ప్రయత్నించి అదనపు సిమెంటును ఇప్పించుకోగలిగిరి. వివరణలోతేట పరచిన విధముగా అదనపు సిమెంటును తెప్పించుకోగలిగిరి. మొత్తము మీద సిమెంటు కొరత మరియు అవసరమైనంత సిమెంటును పొందుటకు గల అవకాశములు అతి తక్కువగా నున్నందున, పనిలో పురోగతిని సాధించాలని , దానిని సాధించే శక్తి కాంట్రాక్టరుకు ఉన్నప్పటికీ అతనిని ఒత్తిడి చేయరాదు. ఆనకట్ట యొక్క దిగువ భాగము పని మార్చి , 81 వరకు జరిగినది. సిమెంటు కొరతనిరంతరము సాగుతుంది. సూపరిటెండింగ్ ఇంజనీరు వారి లేఖ నెం. 1230 సిఇ తేది. 13-06-81 మరియు సిఇ తేది. 27-04-79 పరిశీలించాలని కోరిరి. దానిలో అదనపు సిమెంటు పరిమాణము కొరకు చీఫ్ ఇంజనీరును అభ్యర్థించిరి.

79. సూపరి ంటెండింగ్ ఇంజనీరు తేది. 18-11-1982న చీఫ్ ఇంజనీరుకు వ్రాసిన లేఖలో 5 రోజులలో అనగా తేది. 13-11-1982 లేఖలో సూపరి ంటెండింగ్ ఇంజనీరు అదే కాంట్రాక్టరుతో పనిని పూర్తి చేయించాలని , సరఫరా పెంచాలని సిఫారసు చేసెను. తేది. 30-11-1982 నాడు చీఫ్ ఇంజనీరు స్పెషల్ సెక్రటరీ టు గవర్నమెంటు , నీటి పారుదల శాఖ వారికి అంతర్గతముగా వ్రాసిన లేఖలో ఈ విధముగా పేర్కొన్నెను.

" ఈ ప్రాజెక్టు కొరకు సిమెంటును అందించుట వాస్తముగా కష్టతరము.
మొత్తము మీద సిమెంటులో కొరత వలన అవసరానికి సరిపడిన సిమెంటును సంపాదించుట దుర్లభము. కావున కాంట్రాక్టరును పని పురోగతిని పెంచాలని ఒత్తిడి చేయరాదు.అతడు దానిని చక్క దిద్దుటకు సమర్ధడయిననూ పని మొదలు పెట్టినప్పటి నుండి ఈ రోజు వరకు సిమెంటులో కొరత ఉంటూనే ఉన్నది.

80. ఉత్తర ప్రత్యుత్తరములను గమనిస్తే , సిమెంటు కొరత గలదనే అధికారుల అభిప్రాయము , కాబట్టి, చాలినంత సిమెంటును అప్పీలుదారునకు సరఫరా చేయ లేకపోవచ్చని ఈ కేసులో అవగతమైనది. అయిననూ , ఒడంబడికలో క్లాజు నెం.10 సిమెంటు సరఫరాలో కొరత వలన నష్టపరిహారమును నిరోధించుచున్నదని గుర్తుంచుకోవాలి. ఇక్కడ కాంట్రాక్టరు అప్పీలు దారుని కేసు ,

సిమెంటు సరఫరాలో కొరత జరిగినందున నష్టపరిహారమును ఇవ్వాలని కాదు. అప్పీలుదారుడు తక్కిన వనరుల నుండి సంపాదించిన సిమెంటు పరిమాణమును లేక దానితో సమానమైన పైకమును కోరుచున్నాడు.

81. సిమెంటును తిరిగి ఇవ్వాలని కోరుట వలన క్లాజు 10కు భంగము కలుగదు. క్లాజు 10 సిమెంటు కొరత జరిగినపుడు నష్టపరిహారము కోరుటను నిరోధించును. ఏ మైననూ , అప్పీలుదారుడు బయటి నుంచి సిమెంటును తెచ్చి పనికి ఉపయోగించినాడని చెప్పిన విషయమును పరిశీలించుటలో ఒకవేళ ఆర్బిట్రేటరు ప్రవర్తన సరిగానే వున్నదా అనెడి ప్రశ్న జనించును. మేము ముందుగా గమనించిన రీతిగా , సిమెంటు పరిమాణముకు సమానమైన పైకము అనగా ఒడంబడికలో నిర్ణయించిన సిమెంటు ధరకు తగినట్లుగా ఇవ్వవలెను. అంతే గాని పెరిగిన పైకమును కోరుటలేదు. కావున అట్టి చెల్లింపులకు క్లాజు 59 అడ్డము కాదు. అప్పీలుదారుడు నిజముగానే సిమెంటు పరిమాణమును వేరే చోట నుండి తెచ్చి పనికి ఉపయోగించెనని తెలుసుకొనుటకు ఆర్బిట్రేటరుకు ఏదైనా ఆధారమున్నదా అన్నది మాత్రమే ఇక్కడ గమనించవలెను.

82. అధికారుల మధ్యన గల ఉత్తర ప్రత్యుత్తరముల పరిశీలన ఆధారముగా గానే సిమెంటు కొరత ఉన్నదని ఆర్బిట్రేటరు తెలిసికొనెను. మరియు అధికారుల ఉత్తర ప్రత్యుత్తరములలో ఎక్కడా సిమెంటును బయట నుండి కొనుటకు అప్పీలుదారునకు అనుమతి ఇచ్చినట్లుగా తెలుపలేదు . అప్పీలుదారుడు వ్రాసిన ఏ లేఖలోనూ అతడు సిమెంటును ఎక్కడి నుండి తెచ్చి పనికి వాడుచున్నాడో తెలుపలేదు. ఒడంబడికలో పొందుపర్చిన క్లాజు అతి ముఖ్యమైన అద్దంకిగా నున్నది. అట్టి విషయమును మేము పరిశీలించితిమి. సబ్ కోర్టు కూడా పరిశీలించినది అదేమనగా , కాంట్రాక్టరు సిమెంటును బయటి నుండి తెచ్చినపుడు చిట్టా పుస్తకములను తప్పక నిర్వహించవలెను. మరియు సంబంధిత అధికారుల తనిఖీ కొరకు ఎప్పుడైననూ అందుబాటులో ఉంచవలెను. ఈ కేసులో , సిమెంటును బయటి నుండి కొనిన సంగతి తెలుపు ఏ ఒక్క చిట్టా పుస్తకమును అప్పీలుదారుడు దాఖలు చేయలేదు. తక్కిన చోట్ల నుండి సిమెంటును కొనుటకు ఎలాంటి లిఖిత పూర్వక అనుమతిని చూపలేదు. బయటి నుండి సిమెంటును కొనుగోలు చేసినట్లు రుజువుగా అప్పీలుదారుడు ఎలాంటి రశీదును చూపలేదు.

83. అప్పీలుదారుడు బయటి నుండి సిమెంటును కొనుగోలు చేసినట్లు రుజువైనది కావున రశీదును చూపకపోవుట లెక్కించనక్కర లేదని ఆర్బిట్రేటరు అభిప్రాయము. ఆర్బిట్రేటరు రెండు విషయములు స్పష్టముగా గమనించెను. కాంట్రాక్టరు చేయించిన పని యొక్క పరిమాణమును త్రోసి పుచ్చుట లేదనియు మరియు తక్కిన చోట్ల నుండి సిమెంటును తెచ్చి పనికి ఉపయోగించిన విషయములోనూ విభేదించుట లేదనియూ ఆర్బిట్రేటరు తెలిసికొనెను. సిమెంటు సరఫరాలో సరిగా ఎంత కొరత ఉన్నది అనే విషయము దానిని కొలత వేసిన తరువాత తెలియునని ప్రతి ప్రమాణ

పత్రములో తెలిపిరి. మరియు ముందుగానే కొలిచిరని తెలిసినది. ముద్రలేని రశీదు , సిమెంటు ఇష్యూ పుస్తకమును అడిగినపుడు అప్పీలుదారుడు చూపలేకపోవుటచే వ్యతిరేకమైన ఊహలకు తావుందునని ఆర్బిట్రేటరు గమనించెను. ఒక వేళ ఆరోపించిన విషయమును నిరాకరించనిచో లేక ఒప్పుకొన్నచో , తనను తాను నిరూపించుకొనుటకు రుజువులు చూపనక్కర లేదు. ఇదే సూత్రము ఆర్బిట్రేటరు కోర్టులో కూడా అమలు జరుగును. అనగా ఆ సూత్రము న్యాయసభలోనూ అమలు జరుగును. మరియుఆర్బిట్రేటరు సమక్షములో జరుగు న్యాయ విచారణలో ఇదే సూత్రము అమలు జరుగును.

84. స్టేట్ ఆర్బిట్రేటరు ఎదుట దాఖలు చేసిన ప్రత్యుత్తర పత్రమును అప్పీలు దారుడు దాఖలు చేయనందున మేము ఒక విధముగా అశక్తులమైతిమి. ఒక వేళ ఈ కేసును స్టేట్ తరుపున వాదిస్తే , అప్పుడు అప్పీలుదారుడు సిమెంటును బయటి నుండి తెచ్చెననియు, కేవలము సిమెంటు కొలత గూర్చి మాత్రమే అనియు , ఆర్బిట్రేటరు ప్రత్యేకించి , ముద్రలేని రశీదు మరియు సిమెంటు ఇష్యూ పుస్తకము అప్పీలుదారుడు చూపించాలని అడిననూ , చూపలేకపోవుటను గూర్చి కొంత న్యాయబద్ధముగా చూపించి అప్పీలుదారుడు బయటి నుండి సిమెంటు తెచ్చెనని నిర్ణయించి ఈ కేసును న్యాయబద్ధముగా నున్నదని తీర్పు నిచ్చెనని అభిప్రాయము కలుగుచున్నది. బయటి నుండి తెచ్చిన సిమెంటు పరిమాణము గూర్చి ప్రత్యేకముగ మరియొక ప్రశ్న ఉత్పన్నమగును.

85. ఆర్బిట్రేటరు ఈ కేసు విచారణ అప్పీలుదారుడు సిమెంటును బయటి నుండి సంపాదించి తెచ్చెననుటకు రుజువుగా రశీదులు చూపించలేదని పరిశీలించెను. సరిగ్గా ఎంత పరిమాణము గల సిమెంటును బయటి నుండి కొనుగోలు చేసెనో అప్పీలు దారుడు తెలుపలేదు. పైగా , అప్పీలుదారుడు ఎంత పరిమాణము గల సిమెంటును ఉపయోగించెనో అన్నది జరిగిన పని యొక్క పురోగతిని చూచి తెలుసుకోవాలని వాదించెను. ఆ వాదనతో ఆర్బిట్రేటరు ఏకీభవించెను. దాఖలు చేసిన విషయ విచారణ పత్రమును బట్టి , సిద్ధాంత పరమైన అవసరమును బట్టి , ఒక నిర్ధిష్టమైన పరిమాణము గల పనిని చేసినపుడు , ఆ పనిలో సిమెంటు వాడకము జరిగినపుడు , అప్పీలుదారుడు వాడిన సిమెంటు యొక్క ఖచ్చితమైన పరిమాణము ఇవ్వబడిన సిమెంటు యొక్క ఖచ్చితమైన పరిమాణము నుండి తీసివేసినచో, అప్పీలుదారుడు బయటి నుంచి తెచ్చి పనికి ఉపయోగించిన తరువాత మిగిలిన సిమెంటు పరిమాణమును కనుగొనవచ్చును. మేము ఒడంబడికలోని నిబంధనను చూచితిమి. ఆ విధముగా చూచినవి , జరిగిన పని యొక్క పరిమాణమునకు బయటి నుండి తెచ్చి , ఉపయోగించిన సిమెంటుతో పోల్చి చూచినపుడు, అట్టి లెక్క అపాయకరముగా నున్నది.

86. ఒడంబడిక ప్రకారము ఫిర్యాది ఆవర్జా పుస్తకములో లిఖించవలసిన విషయమును ఆర్బిట్రేటరు ఉపేక్షించెను. కక్షిదారుడు విధిగా శ్రేష్టమైన రుజువును దాఖలు పర్చవలెను. అట్టి రుజువు కాంట్రాక్టులో నిర్ధేశించబడినది. ఫిర్యాది ఆవర్జా పుస్తకమును దాఖలు చేయుటలో విఫలమైనందున

ప్రాణాంతక ఫలితములు చోటు చేసుకొనును. ఫిర్యాది సిమెంటును బయటి నుండి కొనుగోలు చేసిన దానికి సాక్ష్యముగా కనీసము చిట్టీలు , రశీదులు చూపించుటలో విఫలమైనందున విషయము మరి కాస్త పెరిగినది. సిమెంటు బయటి నుండి కొనుగోలు చేయుటకు వ్రాతపూర్వక అనుమతి లేదనే విషయమును మనము లెక్క చేయనట్లుగా ఉన్నది. కాంట్రాక్టరు వ్రాత పూర్వక అనుమతి లేకున్ననూ , పని జరగాలనే ఉద్దేశ్యముతో బయటి నుండి సిమెంటును కొనుగోలు చేసెనన్న విషయముపై ఆధారపడి ముందుకు వెళ్ళిననూ , చిట్టిలు , రశీదులు , ఆవార్జా పుస్తకములో లిఖించిన సంగతులు దాఖలు చేయనందున విభాగము నెం. 30 ప్రకారము అవార్డులో జోక్యమును ప్రతిపాదించుచున్నది. కావున మేము ఆ హక్కు ఆమోదించలేము.

హక్కు నెం –VII

87. ఈ హక్కుకు సంబంధించి ఈ విధముగా నున్నది. ఫిర్యాది సేకరించిన వస్తువులు పని స్థలములో పడిఉన్నవి. ఫిర్యాది ఈ వస్తువులను పని కొరకు ఉపయోగించలేదని ఒప్పుకోవాలి. అతనికి పనిని కొనసాగించుటకు అనుమతి దొరుకుననెడి అభయము ఇవ్వబడినందున అతడు వస్తువులపై ఖర్చు పెట్టే ననియు కావున అతడు వస్తువులపై ఖర్చు పెట్టిన సొమ్మును తిగిరి పొందే హక్కు గలదని ఫిర్యాది పేర్కొనెను. ఫిర్యాది ఇంతవరకు సామగ్రిని పనికొరకు ఉపయోగించక , పనిని కొనసాగించుటకు అనుమతి ఇస్తారని అభయము ఇవ్వబడినందున సామగ్రిని కొనుగోలు చేసేనన్న ఫిర్యాది వాదన , నష్టపరిహారము కొరకు హక్కును బలపరిచే ఫలితాన్ని ఎంత మాత్రము చూపలేదని మా అభిప్రాయము , నష్టపరిహారము పెంచాలని ఫిర్యాది కోరిన సంగతి గమనించాలి. అనేక విషయాలలో ప్రతివాది జాప్యము చేసెనని ఫిర్యాది వాదన. అంతేకాక , మలేరియా జ్వరము ప్రతికూల వాతావరణము మరియు డిపార్టుమెంటు అధికారులు తీసుకునే నిర్ణయములో జాప్యము , ధరలు పెరుగుటకు దోహద పర్చనవి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మరియు సూపరింటెండింగు ఇంజనీరు మరియు చీఫ్ ఇంజనీరు మధ్య ఉత్తర ప్రత్యుత్తరములు సాగినవి. ఆ స్థితిలో ఫిర్యాది ఆర్బిట్రేషన్ క్లాజును లేవనెత్తెను. అప్పుడు జాబితాలో గల ఆర్బిట్రేటర్లు అవార్డును జారీ చేసిరి. నిజానికి , ఆ పని ఆగిపోయెను. ఏ కారణము చేతనైనా జాప్యము జరిగితే , నష్టపరిహారము కొరకు అవార్డును కోర్టు జారీ చేయకుండా క్లాజు 59 నిరోధించును. ఇటువంటి పరిస్థితులలో, ఫిర్యాది నష్ట పరిహారమును హక్కుగా పొందుటకు ఎలాంటి కారణమును చూపలేదని మా అభిప్రాయము.

హక్కు నెం. IX

88. వడ్డీకి సంబంధించి , ఆర్బిట్రేటరు 12% శాతము వడ్డిని హక్కుగా కోరిన తేది. నుండి అవార్డును ఇచ్చెను. కానీ దావా ప్రారంభ తేది నుండి అవార్డును ఇచ్చిన తేది వరకు గల సమయమును

తేసివేసి, మిగిలిన సమయమునకు అవార్డు జారీ చేసెను. వడ్డీ గూర్చి గమనిస్తే ఇట్టి వివాదము ఎంత మాత్రము రెస్ ఇంటెగ్రే కాదు. ఆ విషయము రుజువు చేయుచూ ఇటీవల ఈ కోర్టు జారీ చేసిన తీర్పు " అస్సాం రాష్ట్ర విద్యుత్ బోర్డు & ఇతరులు వర్సెస్ , బిల్డ్ వొర్త్ (ప్రై) లిమిటెడ్ 2017 (8) ఎస్.సి.సి. 146లో ప్రచురణగావింపబడినది. ఈ కేసులో మాలో ఒకరు కక్షిదారుడుగా ఉన్నారు. కక్షిదారులు చేసికొనిన ఒడంబడికలో వడ్డీని మంజూరు చేయుటకు ఎలాంటి ఆటంకము లేనప్పుడు, ఆ విషయము ఆర్బిట్రేటరుకు పంపినపుడు, ఆర్బిట్రేటరు వడ్డీ గూర్చి అవార్డును అసలు కేసు పెండింగులో ఉన్నప్పటికీ జారీ చేయవచ్చును. కోర్టు అంతర్గతముగా ఈ క్రింది విధముగా నిర్ణయించెను:

"21. తరువాత సంగతి తేది. 07-03-1986 నుండి 31-12-1997వరకు గల సమయమునకు వడ్డీ విషయమై జారీ చేసిన అవార్డుకు సంబంధించినది. 11 సంవత్సరములకు గాను 20 లక్షల రూపాయలు ఏక మొత్తముగా అవార్డును జారీ చేసిరి. న్యాయస్థానము వడ్డీ కొరకు ఇచ్చిన అవార్డును ఆర్బిట్రేషన్ చట్టము, 1940లోని 29వ విభాగము క్రింద రద్దు చేసినది.29 విభాగము ప్రకారము డిక్రీ ఇచ్చిన తారీఖు నుండి మాత్రమే వడ్డీని ఇవ్వాలి. అవార్డు కొరకు పంపబడని కాలమునకు అనగా పెండింగులో ఉన్న కాలమునకు 1940 చట్టము ప్రకారము వడ్డీని అవార్డులో మంజూరు చేయవచ్చునా అన్నది ప్రశ్న. ఇరిగేషన్ డిపార్టుమెంటు , స్టేట్ ఆఫ్ ఒరిస్సా మరియు ఇతరులు వి.జి.సి. రాయ్(1992) 1 ఎస్.సి.సి ,508లో ఈ కోర్టు కాన్ స్టూషన్ బెంచ్ ఆలాగున తీర్పు నిచ్చెను. ( ఎస్.సి.సి పిపి. 533-34, పేరా 44)

"44 పార్టీల మధ్య గల ఒడంబడికలో ఇరుపక్షాల వారు వడ్డీని మంజూరు చేయుటకు విభేదించినప్పుడు మరియు ఇరువురు వడ్డీని కోరినపుడు మరియు అట్టి కేసు (అసలు పైకముతో కలిపి ఇవ్వాలని) ఆర్బిట్రేటరు వద్దకు వచ్చినప్పుడు అసలు కేసు పెండింగులో నున్ననూ, వడ్డీని మంజూరు చేస్తూ అవార్డుజారీ చేసే అధికారము ఆర్బిట్రేటరుకు కలదు. వడ్డీ విషయము ఇరు పక్షాలు చేసుకొనిన ఒడంబడికలో భాగము గానే తలంచవలెను. కాబట్టి, ఇరు పక్షాల వారు వడ్డీ విషయమైన వివాదమును ఆర్బిట్రేటరు ఎదుటకు తెచ్చినపుడు , ఆర్బిట్రేటరు వడ్డీ గూర్చి అవార్డు నిచ్చుటకు అతనికి అధికారము కలదు. అయినా , ప్రతీ కేసు లోనూ ,వివాదము పరిష్కారము కానీ స్థితిలో , వడ్డీ విషయమై ఆర్బిట్రేటరు అవార్డు తప్పని సరిగా ఇవ్వాలని లేదు. ఆర్బిట్రేటరు న్యాయ పరిరక్షణ చేయాల నెడి లక్ష్యముతో తన విశేషాధికారమును ఉపయోగించి , కేసులోని అంశములు, సందర్భములననుసరించి, అవార్డు నీయవలెను.

89. సబ్ కోర్టు వడ్డీ విషయములో 26-06-1988 నుండి అవార్డును జారీ చేసిన తేది వరకు అనగా 19-08-1988 వరకు వడ్డీ కొరకు జారీ చేసిన అవార్డును కొట్టివేసెను. అట్టి అవార్డు కేసు పరిష్కారము కాకుండా ఉన్నపుడు జారీ చేసినది. అందువలన చెల్లింపవలసిన పైకముపై వచ్చే వడ్డీ

కొరకు అవార్డును జారీ చేస్తే అధికారము ఆర్బిట్రేటరుకు లేదు. శ్రీమతి. అరుణ కుమారి వర్సెస్ గవర్నమెంటుఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండ్ ఇంకొకరు ఎఐఆర్ 1988 ఎస్.సి 873లో ప్రచురించిన కేసులో ఇది ముఖ్యముగా అమలు చేసిరి. వడ్డీని లెక్క గట్టుటకు కేసును ఆర్బిట్రేటరు ఎదుట ప్రవేశ పెట్టి, విచారణ ప్రారంభము చేసిన తారీఖు నుండి తీసికొనవలెనని ఈ కోర్టు యొక్క అభిప్రాయము. కావున ఈ కోర్టు యొక్క అభిప్రాయము ప్రకారము వడ్డీని ఆర్బిట్రేషన్ ప్రారంభ తేది నుండి ఇచ్చుటకు ఆర్బిట్రేటరుకు అధికారము లేదు. కానీ , జూగల్ కిశోర్ ప్రభాతిలాల్ శర్మ వర్సెస్. విజయేంద్ర ప్రభాతిలాల్ శర్మ 1992 (1) ఎస్.సి.సి.508 కేసులో తీర్పు దృష్ట్యా నేషనల్ హైవేస్ అధారిటీ వర్సెస్. అఫ్ కాన్స్ – ఆపిల్ జాయింట్ వెంచర్ 2017 (8)ఎస్.సి.సి. 146 , కేసులో ఆర్బిట్రేటరు వడ్డీ కొరకై ఇచ్చిన అవార్డును సబ్ కోర్టు కొట్టి వేయుట సంజసము కానందున ఆర్బిట్రేటర్ వడ్డీని మంజూరు చేస్తూ ఇచ్చిన అవార్డును తిరిగి యధాస్థితికి తెచ్చెను.

90. కాబట్టి , ఈ అప్పీళ్ళను కొంత మేరకు ఆమోదించుచున్నాము. హక్కు నెం.1 విషయములో ఆర్బిట్రేటర్ వడ్డీని మంజూరు చేస్తూ ఇచ్చిన అవార్డును సబ్ కోర్టు ఆమోదించినట్లుగానే మేము కూడా అట్టి తీర్పును యధాస్థితిగా , వడ్డితో సహ ఆమోదించుచూ తీర్పు నిచ్చుచున్నాము. ఈ తీర్పు యొక్క సర్టిఫైడ్ కాపీ తయారైన తరువాత రెండు నెలలలోపు తీర్పు ప్రకారము ఇచ్చిన పైకమును లెక్క గట్టి , చెల్లించవలెను.

..........................సి.జె. ఏ

(రంజన్ గోగాయ్)

........................... న్యాయమూర్తి

(సంజయ్ కిషన్ కౌల్)

.............................న్యాయమూర్తి

(కె.ఎం. జోసెఫ్)

న్యూఢిల్లీ
మార్చి 27, 2019.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.